Reg. No. 1118. విడిపత్రిక రెండు అణాలు

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD.

Vol. 30. Andhra Patrika Madras, Saturday, 15-5-43 No. 37

సింధు మాజీ ప్రధాని హత్య వివరాలు

కరాచి, మే 14:—

నే దుదకుం అల్లాబక్షు గారి యింటికి ఒకరు వచ్చి, షికార్పూరు వద్దనున్న ఒక తోట స్థలాన్ని మా చుటకు రావలసినదని అల్లాబక్షుగారిని కోరగా, ఆయన వెంట (1) గులాంహుస్సేను (2) నబీబక్షు అను ఇద్దరు స్నేహితులను తీసికొని టాంగా (గుర్రపు బండి) ఎక్కి తోటస్థలానికి బయలుదేరి. అది సక్కూరు షికార్పూరు రోడ్డుమీదవుంది. తోటను చూచినతర్వాత తిరిగి యింటికి వస్తున్నారు. బండిలో ముందుగా బండి తోలేవానిప్రక్కన అల్లాబక్షుగారు కూర్చున్నారు. వెనుక సీటులో మిత్రులిద్దరు కూర్చున్నారు. సిటిపోలీసు లైనులవరకు బండి వచ్చినతర్వాత ఇద్దరుమనుష్యులు రివాల్వర్లతో వచ్చి టాంగా ఎరుటకు ఉరికి అల్లాబక్షుమీద రివాల్వరు పేల్చిరి. చేతిమీద గుండు దెబ్బతగిలింది రెండవ వాడుకూడా కాల్పబోయెను. కాని అల్లాబక్షుగారి స్నేహితుడు బండిలోనుంచి దూకి ఎదిరించుటచే రివాల్వరు కాల్పుటకు అవకాశం యివ్వలేదు

కొందరు పోలీసులు ఖైదీలను వెంట తీసికొనిపోవుచు ఆ టాంగాకు ఎదురుగా ఆరోడ్డుమీదనే ఆటాంగాదాటి పోతూ ఉండగా, రివాల్వర్లు పేలడంచూచి ఆ పోలీసులు వెనక్కితిరిగి చూచారు. వెంటనే ఆ హంతకులమీద పోలీసులు తుపాకులు కాల్చారు. హంతకులు ఒక గోడమాటే పారిపోయినారు. ఆ హంతకులను పోలీసులు పట్టుకొనుటకై వెంటాడి వెతుకుచున్నారు. ఒక హంతకుని అడుగుజాడలనుబట్టి దూడాగా అతడు యాకు అనే గ్రామానికి పారిపోయినాడని ఆచూకీ తెలిసింది. రెండవ హంతకుడు సుక్కూరువైపుకు వెళ్లెను.

హత్య కారణం

ఈ హత్యకు రాజకీయవివాదములకు సంబంధంలేదు. ఏదో ఒక స్వంతవ్యవహారపు తగాదాల ఫలితంగా యీ హత్య జరిగినదని అనుకొనుచున్నారు.

మరణవాఙ్మూలం లేదు

అల్లాబక్షుగారు మరణించుటకుపూర్వము వాఙ్మూలం ఏదియు ఇవ్వలేకపోయిరి ఆయన మిత్రునకుకూడా రివాల్వరు దెబ్బ తగిలింది. అతడు ఆస్పత్రిలో చికిత్స పొందుచున్నాడు.

కడవటిమాటలు

అల్లాబక్షుగారు టాంగాలోనుంచి రివాల్వరుదెబ్బకు క్రిందపడగానే "అల్లాహో అక్బర్!" (మహోన్నతుడవైన భగవంతుడా!) అని అరచెను. గుండెలలో రివాల్వరు దెబ్బ తగులగానే స్మారకంతప్పి కొలది కాలంలోనే మరణించెను. ఒక దెబ్బ గుండెలోను, రెండవది కుడిభుజంమీదను తగిలెను.

ఆస్పత్రికి చేర్చుటకు పూర్వమే ప్రాణం పోయింది. ఆయనశవాన్ని కోసి శవపరీక్ష చేయకుండనే ఆయనబంధువులకు అంత్యక్రియలకొరకై ఆస్పత్రి అధికారులు ఒప్పగించిరి.

ఆఫీసులు మూయబడెను

అల్లాబక్షుగారి గౌరవార్థం కరాచీలో సెక్రటేరియటుతోసహా గవర్నమెంటు ఆఫీసులు మూయబడెను. బజార్లు కూడా మూయబడెను.

పోలీసు దరియాప్తు

సింధురాష్ట్ర సి. ఐ. డి. సూపరింటెండెంటు అర్. కే. ఆర్. యాట్సు గారు యీ కేసులో దరియాప్తు చేయుటకు స్పెషలు ఆఫీసరుగా నియమింపబడిరి.

అరెస్టులేవియు జరుగలేదు

ఇంతవరకు యీ హత్యసందర్భములో ఎవరున్నూ అరెస్టు చేయబడలేదు.

ఇది మూడవ హత్య

ఆయన సోదరుడు ఖానుబహాదూరు హాజీ మహాబక్షుగారు కూడా ఒక పెద్ద జమీందారే. ఆయన ఇప్పుడు క్వెట్టాలో ఉన్నారు.

ఇదివరలో సింధురాష్ట్ర శాసనసభ్యులలో (1) హెచ్. యస్. పన్నూనీ, (2) బిటల్దాసు గార్లు హత్యగావింపబడిరి. అల్లాబక్షుగారు 3 వ వారు, జర్మన్లాం షికార్పూరు, ప్రధానిపదవి నుంచి బర్తరఫు అయిన పిమ్మట షికార్పూరులోనే ఉంటున్నారు.

సింధురాష్ట్రప్రధాని సంతాపము

సింధురాష్ట్రప్రధాని సర్ గులాం హుసేన్సు హిదాయతుల్లాగారు ఈక్రింది ప్రకటన చేసిరి:—

అల్లాబక్షుగారి మరణానికి నేను చాలా విచారపడినాను. ఆయన బొంబాయి శాసనసభ్యుడుగా మొట్టమొదట ఎన్నుకోబడినప్పుడే, ఆయన చాలా సమర్థుడనిన్ని యీ రాష్ట్రాభివృద్ధి విషయంలో చాలా ప్రాధాన్యము వహించుననియు అప్పుడే అన్నాను. నాకు ఆయనకు అభిప్రాయభేదము లున్నను ఆయన అంటే నాకు చాలా గౌరవం. ఈహత్య చాలా దుర్మార్గకార్యము. ఆయన చితంతుభార్యకు ఆయన సోదరునకు ఆయన కుటుంబానికి నా సానుభూతి తెరిగించుచున్నాను.

అజదు ముస్లిం సభా కార్యదర్శి ప్రకటన

అల్లాబక్షుగారు అజదు ముస్లిం మహాసభకు అధ్యక్షులు. ఈ సభాకార్యదర్శియైన డా॥ పాకతు అల్లాపా అన్సారీగారిట్లు చెప్పెను.

అల్లాబక్షుగారిని హత్యగావించుటకు ఎవరికైనను ఎందుకు సంకల్పం కలుగవలెనో నాకు బోధపడలేదు. హిందూముస్లింఖ్యతి కొరకై వారు సదా కృషిచేయుగోర్కెగలవారు. గొప్ప భారతపుత్రుడు నేడు మరణించాడు.

సింధురాష్ట్ర హోం మెంబరు యం హెచ్. గజ్దారుగారిట్లు చెప్పిరి:—

నేను బక్షుగారు గత 25 సం॥ముల నుంచి స్నేహితులము--సోదరభావంతో ఉన్నాం. ముందు ఆయన దేశానికి చాలా అక్కరకువచ్చేవాడు బ్రతికివుంటే.

ముఖర్జిగారి సంతాపం

హిందూమహాసభకు ప్రెసిడెంటుగా వ్యవహరిస్తున్న ముఖర్జీగారు తమ సంతాపమును తెలియజేస్తూ సందేశమును పంపిరి. ఆయన తన సర్వస్వమును ధారపోసి దేశంలో సైమ్యాలు లేకుండాచేయవలెనని కోరుతూండేవాడు. తన మనస్సాక్షి చెప్పిన ప్రకారంగా నడిచేవాడు అల్లాబక్షు.

సి. రాజగోపాలాచారిగారి సందేశం

సి. రాజగోపాలాచారిగారు తమ సంతాప సందేశాన్ని పంపిరి.

ఆయన జీవించేఉంటే చాలా ఘనకార్యాలు చేసేవాడు. కాని యీ దేశం క్లిష్టసమస్యలనుండి చాలా ఘోరముగా ఆజీవి వెళ్లిపోయింది.

సింధురాష్ట్ర హిందూమహాసభవారు తమ ప్రకటనలో ఇట్లుచెప్పిరి. పంకుచిత స్వమతాభిమానం అల్లాబక్షుగారికి పనికిరాదు

బెంగాలు ప్రధాని నజీముద్దీనుగారు కలకత్తా మేయరు సయ్యదు బదరుద్దోజాగారు, బెంగాలు రాష్ట్ర ఖజానాశాఖా మంత్రి తులసీ చరణ గోస్వామిగారు సింధురాష్ట్ర రెవిన్యూశాఖా మంత్రి ఖానుబహదూరు యం. ఏ. ఖుర్రోగారు తమ సందేశమును తెలియజేస్తు సందేశములు పంపిరి.

కలకత్తా, మే 14:—

బెంగాలు సివిల్సప్లయి శాఖ మంత్రి సుహ్రావర్దీగారు అల్లాబక్షుగారి ఆత్మశాంతిని గోరుచు ఇది రాజకీయపక్షముల స్పర్ధలవల్ల జరిగినది కాదని తలంచుచున్నానని తమ సంతాప సూచకంగా సందేశమును పంపిరి.

బెంగాలు శాసనసభ కాంగ్రెసు పార్టీ నాయకులు కిరణశంకరరాయి గారు కూడా సంతాపసందేశమును పంపిరి.

జీవిత విశేషములు

సింధురాష్ట్రంలో గొప్ప జమీందారు. వయస్సు 45 సం॥ల వీరు సింధురాష్ట్రానికి రెండుసార్లు ప్రధానమంత్రి పదవి నిర్వహించారు. 1937-39 సం॥ వరకు ప్రధానిగా పని చేసారు. ఆజదు ఒడంబడిక జరిగిన తర్వాత 1940 సం॥లో కాంగ్రెసుపార్టీ మద్దతుతో తిరిగి ప్రధానియై 1942 వరకు పనిచేసిరి.

బ్రిటిషు గవర్నమెంటువారి పరిపాలనా ధోరణిని ఖండించుచున్నానని వైస్రాయికి వ్రాసినందువల్ల ప్రధానమంత్రి పదవినుండి బర్తరఫు చేయబడెను. బర్తరఫు చేయబడుటకు ఇతడే ప్రథమ ప్రధాని.

పి.జి.స్.సాండరు ఆయిల్ టు ఎక్స్ పెల్లర్లు

క్రొత్త ప్లాంట్లు ఎక్స్ పెల్లర్లు మాచే తయారుచేయబడి వరుసమైన ధరలకు విక్రయించబడును. ఎక్స్ పెల్లర్ల విడిభాగములు, (Spare Parts) వెల్లిన సామానులు గూడ తయారుచేసి సకాలములో సరఫరా చేయగలము. వివరములకు:—

పి. గోవిందరాజు అండ్ సన్సు,

ఇండెంటర్సు & సాండర్సు, — గుంటూరు.

అట్టూదీవిలో అమెరికాసేన ప్రవేశము

వాషింగుటను సంభాషణల ప్రథమ ఫలితం

వాషింగ్టను, మే 14:—

అల్యూషియనుదీవుల కూటమిలోని అట్టూదీవిలో అమెరికనుసేన దిగినది. అచ్చటి జపానుసేనతో పోరాటము జరుగుచున్నది.

అమెరికా ప్రభుత్వ ప్రకటన

వాషింగ్టను, మే 14:—

ఈనెల 11 వ తేదీని అమెరికాసంయుక్త రాష్ట్రముల సేన అట్టూలో అడుగుపెట్టిన సంగతి ఆదేశపు నౌకాదళశాఖవారు ప్రత్యేక ప్రకటనద్వారా వెలువరచిరి. పరిస్థితులు తేటపడినప్పుడెల్ల ఇచ్చటి యుద్ధమును గురించి ప్రకటన చేయుచుందురు.

జపానుప్రకటన

అట్టూలో యుద్ధము ప్రారంభమైనదని జపానురేడియో నూడా ప్రకటనచేసినది. జపాను పైలికాధికారవర్గముకూడ ఈ విషయము వెల్లడించెను. జపాను ప్రకటనలను జర్మనురేడియో చదివి వినిపించినది.

అల్యూషియనుదీవుల ప్రాముఖ్యం

అల్యూషియనుదీవుల కూటమిలో అట్టూదీవి ఒకటి. అమెరికాఖండమును, ఆసియాఖండమును ఈ దీవుల వరుస కలుపుచున్నది. అట్టూను పట్టుకొనినతర్వాత అమెరికనులకి స్కా దీనిని పట్టుకొనుదురు. కిస్కా జపానుకు కొంత సమీపము. అచ్చటినుండి బయలుదేరి అమెరికనువిమానములు జపానుపై దాడి సాగింపగలిగియుండును. ఆసియాఖండమునకు సంబంధించిన జపానువంకకు అమెరికను లీ విధముగా ముందుకు త్రోసికొని వచ్చుచున్నారు.

వాషింగుటను సంభాషణల ఫలితం

జపాను జర్మనీలపై దెబ్బకొట్టుట ఎట్లను విషయమై బుధవారంనాడు చర్చిలు రూజ్వెల్టుగార్ల మధ్య సంభాషణలు ప్రారంభమైనవి. అవి ముగియకముందే జపానుపై అమెరికనుసేనలు ఈ విధముగా దెబ్బకొట్టుటకు మొదలుపెట్టినవి. కిస్కా అట్టూలను జపానువారు గత సంవత్సరం జూనునెలలో స్వాధీనపరచుకొనిరి. అప్పటినుండి నాటి పైన అమెరికనువిమానములు నిరంతరం బాంబులు ప్రయోగించి అనేక ముఖ్యసైనిక స్థావరములను ధ్వంసముచేసెను. ఇప్పుడు అమెరికనులు సేనలనుచొప్పించి యుద్ధము చేయుచున్నారు.

క్రొత్తమిత్రనావలు రాగలవు

ట్యూనీసియా యుద్ధసమాప్తితో చాలా వరకు మధ్యధరాసముద్రము శత్రునౌకాదళ రహిత మొనరించుటకు సాధ్యత ఏర్పడినది. అపని పూర్తికాగానే అచ్చటి మిత్రనావలు యుద్ధనావలు పసిఫిక్ మహాసముద్రమునకు మరలి అచ్చటి అల్యూషియనుదీవులపైనను ఇతరదీవులపైనను సంరంభింపగలిగి యుండును.

అమెరికానౌకాదళమంత్రివ్యాఖ్యానం

వాషింగ్టను, మే 14:—

అట్టూదీవినుండి జపానువారిని వెడలగొట్టు కార్యక్రమము సంతృప్తికరముగా కొనసాగుచున్నదని అమెరికా సంయుక్త రాష్ట్ర నౌకాదళశాఖామాత్యులగు నాక్సగారు చెప్పిరి.

రాయిటరు ప్రత్యేక విలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:—

"చర్చిలు రూజ్వెల్టుగార్లు వాషింగ్టనులో కలియకముందే వారు ఏ మేమి యుద్ధకార్యములు జరుగవలెనో చాలావరకు నిర్ణయించుకొనిరి. లేకున్న అట్టూపై దండయాత్ర ఇంత శీఘ్రముగా ప్రారంభమగుట సాధ్యమై యుండెడిదికాదు. అట్టూప తనము తోకిస్కాను చుట్టుముట్టుట సులభమగును.

సందేహములు, భయములు తీరినవి

మిత్రమండలి జర్మనీని నాశనముచేయు కార్యక్రమములో మునిగి ఆలోగా జపానును పెచ్చుపెరుగకిత్తురేమో అనిజపానువల్ల బాధలుపడుచున్న చైనా ఆస్ట్రేలియా న్యూజిలాండులకు తోచిన సందేహములు భయములు అట్టూదండయాత్రను గురించినవార్త నిన్నతోడనే పటాపంచలైనవి.

ప్రతి 4 ఇంజన్ అమెరికను విమానము అచ్చగా రెక్కల అడుగున రెండుటన్నుల బాంబులు కొనిపోగలుగుచున్నది. లిబరేటరు కన్సాలిడేటెడ్ బాంబరువిమానములను ఆకాశదుర్గవిమానములను ఈపని చేయగలుగుచున్నవి. ఇదివరకు ఒళ్ళొక్కటి 4 టన్నుల బాంబులను మోసికొనిపోవుచుండెను. ఇప్పుడు 10 టన్నుల బాంబులు ఒళ్ళొక్కదానిలో పట్టును.

రష్యాయుద్ధం:

రెండునెలలలో రష్యాను అణచివేయాలి

జర్మనీ ఆలోచనలు

మాస్కో కాకసస రంగములలో యుద్ధము ప్రజ్వరిల్లును

లండను, మే 14:—

త్వరలో రష్యాలో గొప్పయుద్ధము సంప్రాప్తమగుట తప్పదు. దాడులుజరిపి రష్యనువైమానికులకు, వివిధ రంగములలో ముఖ్యకేంద్రములలో అపారమగు జర్మన్ సేనలు ఆయుధసామగ్రి కేంద్రీకృతమై యున్నట్లు కనుపించెను. ఈ సేనలను జర్మనులు ముందుకు పంపగలరు.

8 చోట్ల గొప్ప యుద్ధము

బ్రియాన్స్క్ ఓరెలులమీదుగా కొన్ని జర్మను సేనలు మాస్కో ఆక్రమణోద్దేశ్యముతో బయలుదేరెను. ఇంకను దక్షిణమున రాస్టావును పట్టుకొని అచ్చట డాన్‌నదిని దాటి దక్షిణముగా కాకసను పశ్చిమభాగములోనికి ప్రవేశించుటకు కొన్ని జర్మన్ సేనలు ప్రయత్నించును. మరికొన్ని శత్రుసేనలు బాకూ పెట్రోలు గనులవంకకు దారితీయగలవు.

ఇంకను రెండు నెలలవరకు యూరోపు పశ్చిమభాగంలో బ్రిటిషు అమెరికనుసేనలెక్కువ కలవరము కలిగింపజాలవు, కనుక ఆలోపుగా రష్యాను అణచి ఆతర్వాత బ్రిటిషు అమెరికను సేనలపని పట్టించవలెనని హిట్లరు తలపోయుచున్నాడు.

నన్న చెప్పదగినంత తీవ్రయుద్ధ మెచ్చటను జరుగలేదు. కాకససులో నవరాసిస్కుకు ఈశాన్యమున ఫిరంగులు మ్రోగెను క్యూబాన్‌దీతీరమున శత్రువు పలిపిన తిరుగుదాడులు మళ్లింపబడినవి.

అమెరికాలో నావల ఉత్పత్తి

వాషింగటను, మే 14:—

దండయాత్రకు అనువగు సుమారు 10 లక్షల టన్నుల చిన్న నావలను కట్టుటకు ఒక స్కీము అమెరికా ప్రతినిధులసభలో నేడు ఆమోదింపబడెను. యుద్ధారంభం నుండి 11 లక్షల టన్నుల నావలు నిర్మింపబడినట్లు బ్రాడీగారు సభలో తెలిపిరి.

మిత్రమండలికి ఇటలీ లొంగిపోవునా?

న్యూయార్కు, మే 14:—

స్విజర్లాండులోని బర్నినగరమునుండి అమెరికాలోని న్యూయార్కుపైన్సు పత్రికావిలేఖరి యిట్లు వ్రాసెను.

నిన్న గురువారం రాత్రి ఇటలీలో ఫాసిస్టుపార్టీ నాయకులు సమావేశమై, సైనికాధికారులే దేశసంరక్షణకు బాధ్యత వహించి పరిపాలనాధికారమును స్వీకరించిరి.

మార్షలు బడోగ్లియో

మార్షలు బడోగ్లియోనే నాని ఇంతవరకు స్వరహారంగమునుండి విరమించియుండెను. అత డిప్పుడు తిరిగి తన అజ్ఞాతవాసమునుండి వచ్చెను. ఇటలీరాజుయొక్క ఉత్తరువుల ప్రకారం అతడే ఇటలీ దక్షిణప్రాంతాని కంతకు సైన్యాధిపత్యం వహించెను.

ఇటలీరాజు రాజ్యపరిత్యాగం చేసిరా?

ఇటలీలో పదంతులు అపారంగా ప్రబలియున్నవి. ఇటలీరాజైన ఎమ్మాన్యుయేలు రాజు రాజ్యపరిత్యాగంచేసినాడనే పదంతి కూడా వ్యాపించింది.

మంత్రివర్గము యావత్తు రాజీనామాలనిస్తే మన్నలోనికి ఆ రాజీనామాలను అంగీకరించలేదట.

ఇటలీ మిత్రమండలి వశమగునా?

గురువారం ఉదయం రాజుగారి అంతరంగిక మంత్రుల సమావేశం జరిగింది. సీనియరు గ్రాండ్ గారు, మార్షలు బడోగ్లియోగారు పైజెప్పిన అంతరంగిక మంత్రివర్గ సమావేశానికి హాజరైరి. ఈ సమావేశానికి మార్షలు బడోగ్లియోకూడా హాజరుకావడం చూస్తే ఇటలీదేశాన్ని మిత్రమండలికి వశపరచుటకై ఒకపైకాధికారవర్గము ఏర్పాటుచేయబడినదనే పదంతికి అవకాశం కలుగుచున్నది.

రూజువెల్టు చర్చిలు సంభాషణలు

బర్మావైదండయాత్ర ప్రారంభమగునా?

వాషింగటను, మే 14—

రూజువెల్టుతో శుక్రవారం సాయంకాలమంతయు చర్చిలుగారు సమాలోచనలు చేశారు. ఉభయులు సైనికాధికార ప్రముఖుల సమాలోచన సభలో హాజరైరి. ఈ రీతిగా నిండు సిబ్బందితో చర్చిలుగారు యీసారి అమెరికాకు వచ్చి జరిపిన రెండవ సమాలోచన సమావేశమిది.

రూజ్‌వెల్టు ప్రకటన

ప్రెసిడెంటు రూజువెల్టుగారు నేడు పత్రికాప్రతినిధులతో ఇట్లు చెప్పిరి:—

చర్చిలుగారితో సేనికను సంభాషణలు జరుపుచున్నాను. కనుక ఆ విషయాలను గూర్చి నేనేమిన్ని వెల్లడింపజాలను. కొన్ని దినాలవరకు ముఖ్యమైన విశేషాలు ఏమిన్నీ వెల్లడింపదగినవి ఉండవు. రూజువెల్టుగారు పత్రికాప్రతినిధులతో మాట్లాడిన ప్పుడు చర్చిలుగారు అక్కడ హాజరుకాలేదు. వచ్చేవారం పత్రికాప్రతినిధులతో రూజువెల్టుగారు మాట్లాడేటప్పుడు చర్చిలుగారు కూడా హాజరుకాగలరని రూజువెల్టుగారు అన్నారు.

సంభాషణలు

అమెరికాలోని చైనారాయబారి యసుటి. వి. మాంసుతో చర్చిలుగారు మాట్లాడిరి. ఆస్ట్రేలియా విదేశాంగమంత్రియగు హెర్బర్టు వి. ఎవాట్సుగారితో కూడా మాట్లాడిరి. అమెరికా విదేశాంగమంత్రి హెలుగారితోను డెకొస్లోవేకియా ప్రెసిడెంటను డా॥ బెనెసుగారితోను చర్చిలుగారు మాట్లాడిరి.

బర్మావిదకే మిత్రమండలి దండయాత్ర సాగించును

న్యూయార్కు హెరాల్డు ట్రిబ్యూను పత్రిక యిట్లు వ్రాసెను:—

ఇండియానుంచి వావెలునేనాని, జనరలు చన్నాల్టుగారు, జనరలు స్టిల్ వెల్లుగారు ఈ సమాలోచనసభకు రావడంబట్టి చూస్తే మిత్రమండలివారు ఇక బర్మామీదకు దండయాత్ర సాగిస్తారని తోస్తుంది. అమెరికను విమానాలు చైనాలోనూ, బర్మాలోనూ, ఇండోచైనాలోను తండోపతండము గ ఇక యెపరగలవు

చర్చిలుగారి అమెరికా స్వయాణం

చర్చిలుగారు సముద్రప్రయాణం చేసి ఇంగ్లాండునుండి అమెరికాకు వచ్చిరి. నాటిమీద ఉన్నంతకాలం వారు తమ ఆఫీసు కాగితాలు చూచుకుంటూ వార్తాపత్రికలు చదువుతూ కాలక్షేపం చేశారు. తమ వెంట వచ్చిన ఆఫీసర్లతో అనేక విషయాలు చర్చించారు. ఓడ కప్తానుతో అప్పుడప్పుడు కబుర్లుచెప్పుతూ ఉండేవారు, నౌకాశ్రయ రక్షణ వేషంలోనే చర్చిలుగారు అమెరికా రేవులో దిగారు. అమెరికాకువచ్చినతర్వాత ఎక్కడికీ పోకుండా వ్యవహారచర్చలలో నిమగ్నులై యున్నారు. ఒక్కసారిమాత్రం హాలిఫాక్సు ప్రభువు ఇంటికి భోజనానికి వెళ్లారు.

వాషింగుటనులో భారత సమస్యలగూర్చి చర్చ

లండను, మే 14:—

అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షుడు రూజువెల్టు, బ్రిటను ప్రధానమంత్రి చర్చిలు, భారత ప్రధానసేనాని ఫీల్డు మార్షలు వావెలు, అమెరికాలో బ్రిటను దూతతనం వారి రాయబారి హాలిఫాక్సు ప్రభువు, రూజువెల్టుగారి స్వంతప్రతినిధిగా యిండియానుకువచ్చి మళ్లీ అమెరికాకు వెళ్లిన విలియం ఫిలిప్సుగార్లు మొదలైనవారు వాషింగ్టనులో యిండియాకు సంబంధించిన ముఖ్య విషయములను గురించి ఆలోచించారని తెలిసింది.

రూజువెల్టుగారిని సందర్శింపవ ప్రయత్నం

గాంధిగారు మొదలైన కాంగ్రెసునాయకుల నందరిని వెంటనే విడలిచేయవలెననియు ఇండియాకు వెంటనే సంపూర్ణ స్వాతంత్ర్యము నియ్యవలెననియు చర్చిలుగారిని ప్రత్యేకంగా సందర్శించి కోరవలెనని అమెరికాలో పెరలుబడుకన్యగారున్ను మరికొంతమంది అమెరికా ప్రముఖులున్ను అమెరికాలో వున్న భారతీయులున్ను కలసి గట్టి ప్రయత్నంచేస్తున్నారని తెలిసింది.

యిండియానుగురించి రూజువెల్టు - ఫిలిప్సుగార్లకు సంభాషణలు

ఇండియాకు వచ్చి వెళ్లిన విలియం ఫిలిప్సుగారు యిండియాలో తాను వున్న కాలంలో యిండియానుగురించి తాను తెలుసుకొన్న అన్నివిషయాలను గురించిన్నీ యిదివరకే రూజువెల్టుగారితో సంభాషించారు. బ్రిటిషు ప్రతినిధివర్గం వారితోను అమెరికా ప్రతినిధివర్గంవారితోను కూడా ఫిలిప్సుగారు మాట్లాడుతారు.

పసిఫికు - బర్మారంగాలు

భారత ప్రధానసేనాని ఫీల్డుమార్షలు వావెలుగారుకూడా యిప్పుడు అమెరికాలో రూజువెల్టు ప్రభృతులతో మాట్లాడుతూ వుండడంవల్ల పసిఫికు—బర్మారంగాలలో జపానువారితో మిత్రమండలివారు చాలా తీవ్రంగా యుద్ధం చేయడమునుగురించిన్నీ బర్మారోడ్డుమీదుగా మళ్లీ చీనాకు సరుకులను పంపడానికి అవకాశమును కలిగించడమును గురించిన్నీ కూడా వీరు ఆలోచించారని వూహించడానికి అవకాశం కలిగింది.

బ్రిటనులో అభిప్రాయం

ఉత్తరాఫ్రికాలో మిత్రమండలికి అఖండ విజయం కలగడంవల్ల మిత్రమండలి దేశాలవారందరున్ను యీ విజయంవల్ల కలిగిన గొప్ప లాభాలనుగురించే ఆలోచిస్తున్నారు. ఆయావల్ల తక్కిన అన్నివిషయాలన్ను మరుగున పడిపోయాయి.

ఈ యుద్ధంలో హిట్లరు పని అయిపోయింది. హిట్లరుకు తప్పకుండా పరాజయం కలుగుతుంది. మిత్రమండలికే విధిగా అఖండ విజయం కలుగుతుంది అని బ్రిటనులో అన్ని పత్రికలవారున్ను ప్రజలు కూడా గట్టిగా నమ్ముతున్నారు.

మరి ఒక గొప్ప సమావేశం

ఇప్పుడు అమెరికాలో రూజువెల్టు చర్చిలు ప్రభృతులు కలసి ఆలోచిస్తున్నారు. ఈ సమావేశం మరి ఒక గొప్ప సమావేశానికి పూర్వాంగం. ఈ గొప్ప సమావేశంలో రూజువెల్టు, చర్చిలు, స్టాలిను గార్లు మొదలైన అన్ని మిత్రమండలి దేశాల ప్రధాన నాయకులున్ను కూడా పాల్గొంటారని ఊహింపబడుచున్నది.

ఇప్పుడు జరుగుతున్న సమావేశంలో బ్రిటను అమెరికాదేశాల సైనిక, నౌకా, విమాన దళాల ప్రధానాధికారులుకూడా పాల్గొంటున్నారు. ఇటుపైని జరుగనున్న గొప్ప సమావేశంలోకూడా వీరు పాల్గొంటారని తెలిసింది.

యూరపులో రెండవ రంగం

యూరపు యుద్ధరంగంలో మిత్రమండలికి గల సమస్త వసతులను పూర్తిగా వుపయోగించడము, 1 జపానువారితో యింకా చాలాతీవ్రంగా పోరాడడము, మిత్రమండలి సేనలు యూరపుఖండంలో విజృంభించడము, రష్యా పోలండు దేశాల వివాదను తొలగించడము మొదలైన అనేకముఖ్య విషయాలనుగురించి ఈ గొప్ప సమావేశంలో చర్చ జరుగుతుందని తెలిసింది.

(ప్రత్యేక విలేఖరి)

స్టాక్‌హోము, మే 14:—

తూర్పు రంగమున యుద్ధసేవకై 20నుండి 38 యేండ్లలోపు గల నార్వే ప్రజలందరిని పంపాలని జర్మనులు క్విస్లింగుకు ఉత్తరువు చేసియున్నట్లు స్టాక్‌హోము టిడ్నింగన్ పత్రిక దెలుపుచున్నది. నార్వే కార్మికులు అనేకులు జర్మను దుస్తులను విధిగా ధరించవలసినట్లు నిర్బంధింపబడుచున్నారని కూడా యీ పత్రిక దెలుపుచున్నది.

అమ్మకము

"డోరియా రేకులు (కొద్దికాలమే వాడబడి, మంచిస్థితిలోయున్న రకం), గర్డర్స్ & ఆంగ్లర్స్, అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. కలయువారు: — J. Kamasastry — సంటూరుకు, అడ్డంటుగా, అప్లర్లపంపవలెను."

కావలెను

మద్రాసురాజధానిలోని ప్రతిజిల్లాకు భారాశ్రమైన మరతులపై పనిచేయుటకు ఏజన్సీయిన్ స్పెక్టర్లు కావలెను. వివరాలకు శ్రేష్ఠులకి, ది ఇండియన్ ప్రోగ్రెసివ్ ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్, పూనా 2.

కన్వర్టరుతో సహా పూర్తి కాబిన్ ఎక్సెల్ మెంటుగల రెండు సెకండుహాండు బాయర్ ప్రాజెక్టర్లు కావలెను. వివరములకు: శ్రీరామా టాకీస్, కొత్తగూడెయం, దక్కన్.

ఒక 6 కె. డబ్లియు. 110 వాల్టుల సరికొత్త డైనమో అమ్మకానికి సిద్ధంగా వున్నది. వలయువారు దిగువఅడ్రసుకు వ్రాసికొనవచ్చును. శ్రీ రామా టాకీస్, కొత్తగూడెం, (దక్కన్.)

శంకర్ బ్రాండ్ అన్నిరకాల నాణ్యమైన 'టీ'లకు, చిల్లర, టోకు వ్యాపారము కావాలనుచేయుటకు, పలుకుబడిగల ప్రతినిధులు కావలెను. 'టీ' వ్యాపారంలో అనుభవంగలవారు మాత్రమే దరఖాస్తు పెట్టుకొనవలెను.

వి. టి. శంకర్, టీ మర్చెంటు, మెట్టుపాలయం, నీలగిరీస్.

ALL INDIA DIRECTORY
(IN ENGLISH)

A necessity for every ambitious dealer. Invaluable guide for trade with every Province and state of India. Contents: Addresses of 5,000 wholesale traders, manufacturers and produce of Principal towns. Markets for raw and manufactured goods. Notable trade centres. Advisory department profitable arts crafts, Papers & periodicals and valuable informations on many other useful subjects. PP 340 Rs. 2/12/-
COMMERCIAL SYNDICATE,
Chowk Mati (8) Lahore.
7 (2-79)

సిఫిలినో

ఎటువంటి మేహవ్యాధికైనను తప్పక పనిచేయును. అది చెడురక్తాన్ని శుభ్రపరచి క్రొత్తనెత్తురుపట్టించును. ఖరీదు రు. 2-4-0 వి. పి. 0-12-0.

విగోరాల్

కోల్పోయిన జీవశక్తి, జ్ఞాపకశక్తి, బలాన్ని చేకూరుస్తుంది. ఇంద్రియ స్థలాన్ని నిలిపివేస్తుంది. ఖరీదు రు. 2-10 0 వి. పి ఆణాలు 12.

HIMALAYAN RESEARCH LABORATORY,
SIRAJGUNJ - BENGAL.

—:జాతక ఫలములు:—

జనన తేదీ, జనన కాల ఘటియలు, ప్రస్తుత సమస్యతో 2 అర చేతుల ముద్రలు పంపినచో జాతకుని ఆయుర్భాగ్యములు; కళత్రసుఖము, సంతానము, ఉద్యోగము మొదలగు 24 ఫలములు వ్రాసి రు 2-4-0 లకు వి. పి. గా పంపెదము. 5 ప్రశ్నలకుగాని, 1 సం॥వరకు కూడువారి ఫలములకుగాని రు 1-4-0 అగును. ఆకెళ్ల వేంకటశాస్త్రి, గోపాలపురము, (దయా) తణుకు. తూర్పుగోదావరిజిల్లా.

ఉపయోగములు: వెంట్రుకలు మెడదువకు నల్లనగు మిచ్చునట్టియు ఔషధములతో సేయబడిన అపూర్వమగు తైలమును.

విజయా కెమికల్సు, తిరువన్నామలై.

గంటలపంచాంగం

స్వభాను సం॥ వైశాఖ శు॥ ద్వాదశి
1943 సం॥ మే 16 ఆదివారం

ఆ॥ ద్వా తె 6-28 పూర్వ రా 1-0 వర్జ్యం ఉ 8-43 ల 10-23 కు.

శు॥ త్రయోదశి మే 17 సోమవారం

పో॥ త్ర తె 6-2 చిత్త రా 1-30 వర్జ్యం ఉ 9-10 ల 10-48 కు.

ఆంధ్రపత్రిక

స్వభాను సం॥ వైశాఖ శు॥ ఏకాదశి శనివారము.

ఓడలు - కోస్తావ్యాపారం

యుద్ధ కార్యావసరములచే, ఈ దేశమునందలి రైలుమార్గములిపుడు, ప్రజాజీవితమున కవసరమగు రవాణాసౌకర్యముల నొసగజాలకున్నవి; అందుచే వాణిజ్యము చాలవరకు స్తంభించుటయె గాక, తీరప్రాంతము లితరజిల్లాలనుండి ఆహారధాన్యముల దిగుమతి చేసుకొనుట గూడ కష్టమగుచున్నది. బొంబయి ప్రభుత్వమువారీ రైల్వే రవాణా చిక్కుల సాధ్యమైనంతవరకు తగ్గించుకొనుటకుగాను, పడమటి తీరపు రేవులలోని దేశవాళీ ఓడల వ్యాపారమును ప్రోత్సహించి, రవాణాను సాధ్యమైనంతవరకు సముద్రమార్గమున జరుపుకొనుటకు ఏర్పాటులు గావించి యుండిరి. ఈ రాష్ట్రమున గూడ, అధికారులు అట్టి పద్ధతి ననుసరించి వాణిజ్య సౌకర్యముల నేర్పరుపవలసినదని మేమిదివరకు సూచించియుంటిమి. మదరాసు ప్రభుత్వమువారు గూడ ఇపుడా పద్ధతి ననుసరించుటకు నిశ్చయించుకొని ఈ విషయమై విచారణ యొనర్చుటకొక సంఘమును నియమించుటయు, వారి నలహాలను అంగీకరించి, అవసరమగు చర్య గైకొనుటకు నిశ్చయించుటయు సంతసదాయకము.

సలహాసంఘమువారి సూచనలు పూర్తిగ నమలు జరుగుచో తూర్పు తీరమున ఓడల కోస్తా వాణిజ్యమున కిపుడు గల ప్రతిబంధకములు చాలవరకు అదృశ్యమగును. ఇంతవరకు చాల రేవులందు ఓడలు వచ్చినపుడు వెంటనే సరకుల దింపుకొనుటకును, ఎక్కించుటకును సౌకర్యములు లేవు. ఓడ లెపుడు వచ్చునో, ఎపుడుపోవునో తెలియదు; అందుచే వర్తకులీ యోడల విరివిగ నుపయోగించుకొనుటకు వీలులేకపోవుచున్నది. ఈ లోపమును తొలగించుటకుగాను ప్రతి రేవునందును అధికారులు ఎగుమతి దిగుమతుల నిరాలస్యముగ జరుపుటకును, ఓడల రాకపోకల గురించిన వార్తలను సకాలమున వర్తకులకు తెలుపుటకును రేవు అధికారులు ఏర్పాటు లొనర్పవలెనని ఈ సంఘమువారు సూచించిరి. ప్రతి రేవునందును సరకులకు కేవులర్ణయించుటకు ఓడల యజమానులసంఘ మేర్పరుపబడును. ఓడలలో ఎగుమతియైన సరకులకు భీమా యేర్పాటులు గూడ గావింపబడును. దీనివలన, ఓడలలో పంపిన సరకేమగునో అను భయమునకిక నవకాశముండదు. వీరికితోడు ఆహారధాన్యములను సముద్రమార్గమున యెగుమతిచేయుట కిపుడు గల నిషేధములను గూడ తొలగించుట కధికారులంగీకరించిన బాగుండెడిది. కాని, ఆ నిషేధముల నడలించి, ఓడలపై ఎగుమతులకు విరివిగ అనుమతిపత్రము లొసగునటుల అధికారులకు సూచించెదమని ప్రభుత్వమువారు తమ ప్రకటనయందు తెలిపిరి. కనుక, నీవిషయమై మూడ ఎక్కువ చిక్కుండదనియే నమ్మవచ్చును.

కాని వీనియన్నింటికంటె ముఖ్యమైనది రైల్వే కంపెనీల సహకారము. పడమటితీరముతో పోల్చినయెడల తూర్పు తీరమున ఓడల కోస్తావ్యాపారము చాల శిథిలావస్థయందుండుటకు, ఇచట రైల్వే కంపెనీల పోటీయే చాలవరకు కారణము. దురదృష్టవశమున ఎం. ఎస్. ఎం. రైలు మార్గమును, ద. ఇ. రైలు మార్గమును గూడ చాల భాగము కోస్తా మీదుగనే యున్నవి. ఈ ప్రాంతములలోని రవాణా వ్యాపారమును ఆకర్షించుటకుగాను, ఇవి చాల సరకులకు చవుకరేటుల నొసగి, ఆ వ్యాపారము ఓడలకు పోకుండ చేయుచున్నవి. ఎం. ఎస్. ఎం. రైల్వేతో ఇట్టిపోటీ వలన బక్కింగుహాము కాల్వపై నౌకల రవాణా వ్యాపారమెటుల క్షీణించెనో ఎల్లరెరింగిన విషయమే. విచారణసంఘమువారి ప్రయత్నఫలితముగ నిపుడు రైల్వే కంపెనీ ప్రతినిధులు ప్రత్యేక చవకరేటులను రద్దుచేసి ఓడలతో పోటీ నుపసంహరించుటకు వాగ్దానమొనర్చిరి. దీనితో కోస్తావాణిజ్యాభివృద్ధికి గల ప్రబల మగు ప్రతిబంధకము తొలగిపోవును.

కాని, ఓడల వ్యాపారము పై నీ శ్రద్ధ యుద్ధానంతరము గూడ నిలచునా? లేక, తాత్కాలికమేనా? ఈ సందర్భమున, "రైల్వేలపై గల వత్తిడిని తగ్గించుటకుగాను ఓడల వ్యాపారమును ప్రోత్సహింపదలచితి" మని ప్రభుత్వమువారు పయోగించిన వాక్యమీ సందేహమును తగ్గించుట లేదు. రైల్వేలపై ఒత్తిడి ఎప్పుడూ వుండునది గాదు. యుద్ధము ముగిసిన పిదప, కొలదికాలములోనే రైల్వేలు మరలా యథాపూర్వముగ రవాణాలకొరకు వెదకులాడుచుండును. ప్రభుత్వమువారపు డేమి చేసెదరు? ఓడల వ్యాపారమునకు న్యాయమగు రక్షణ నొసగి నిలబెట్టెదరా లేక, వానితో అవసరము తీరినదని విడనాడెదరా? ఈ యుద్ధమేక్షణమున నైనను ముగియవచ్చునని హాలీఫాక్సు ప్రభువువంటి బ్రిటిషు ప్రముఖులే దెలుపుచున్నారు. అట్టిచో, యుద్ధము ముగియగనే విడనాడ మని వాగ్దాన మొనర్చిననే దప్పు, యజమానులు, ధైర్యముతో సొమ్ము పెట్టుబడిచేసి ఓడలకు మరమ్మతు లొనర్చుకొని సముద్రయానమునకు వానిని సిద్ధ మొనర్చుకొనుటకు సంశయించుట సహజము. కనుక ప్రభుత్వమువారు, యుద్ధానంతర మీ ఓడల వ్యాపార రక్షణవిషయమున గూడతమ వైఖరిని ప్రకటించుట అవసరము.

అల్లాబక్షు హత్య

అఖిలభారత అజాద్ ముస్లిం మహాసభాధ్యక్షుడును, సింధురాష్ట్ర మాజీ ప్రధానియునగు అల్లాబక్షుగారి దారుణ హత్య భారతజాతి నంతను కలచివేసినది. అల్లాబక్షుగారు అకలుషమగు మహమ్మదీయ మతాభిమాని. మహమ్మదీయ మత సిద్ధాంతముల కూలంకషముగ నవగత మొనర్చుకొనిన కొలది మంది మహమ్మదీయ రాజకీయ నాయకులలో అల్లాబక్షుగారొకరు. కాని వారి ఇస్లాంమతాభిమాన మతి విశాలమైనది. ఆతని మతమున అన్యమతములవారి పైద్వేషమునకు తావులేదు. అందుచే నతడు ఇస్లామీయమతముతో బాటు, భారతదేశమును, తోటిభారతీయులను గూడ సరిసమానముగ ప్రేమింపగల్గెను. భారతదేశమునందలి మహమ్మదీయుల భవిష్యత్తు అఖిలభారత స్వాతంత్ర్య సాధనపై నాధారపడియున్నదని ఆతని దృఢవిశ్వాసము. ఈ విషయమును గుర్తించిన మహమ్మదీయ ప్రముఖులీ దేశమున పల్వురుండవచ్చును. కాని, మతదురభిమానమును ప్రకోపింపచేసి, స్వలాభార్థము సాంఘిక ద్వేషముల వ్యాపింపచేయబడుచున్న ప్రస్తుత సమయమున, ఆ ప్రవాహమున కెదురొడ్డి అల్లాబక్షుగారినలె తమ సిద్ధాంతములకొరకు పోరాడుటకు ధైర్యముగ నిలువగల్గినవారు అరుదు. అల్లాబక్షుగారి హంతకులెవ్వరో ఇంకను పట్టుబడలేదు. ఈ హత్యకును, రాజకీయములకును ఎంతవరకు సంబంధము గలదో ఇంకను దెలియదు. కాని అల్లాబక్షుగారి దురంతమునకు గురిగావలసి పోయినదెవరు, స్వతంత్ర భారత నిర్మాతలలో అనల్ప మగు స్థానము నధివసించియుండెడివారు. భగవంతుడు వీరి ఆత్మకు శాంతి నొసగుగాక.

బర్మా పోరాటం

మాంగ్డా నుండి బ్రిటిషుతిరోగమనము

మాండలేపై అమెరికనుల బాంబులు

న్యూఢిల్లీ, మే 14:— బర్మాలో బూతిడాంగుకు పడమరగా కోస్తాలో నున్న మాంగ్డాను బ్రిటిషువారు ఖాళీచేసి, ఉత్తరముగా సురక్షితస్థలములకు వెనకకు తగ్గిరని మిత్రమండలి ప్రకటనతెలుపుచున్నది. ఈ తిరోగమనమునకు శత్రువు అడ్డురాలేదు.

మాండలేపై బాది

మాండలేపైన అమెరికను విమానములు మూగెను. మైటింగువంతెన మీద కూడ బాంబులు వేసినవి. మాండలే రైల్వేస్టేషనుకు కొంతనష్టము కలిగెను. కొన్ని రైలుబండ్లు తునుకలు తునుకలుగా చెదరిపోయినవి. వెళ్లిన అమెరికను విమానము లన్నియు తిరిగివచ్చెను. అక్కాబుకును రామ్రీదీవికిని మధ్య 4 జపానుబోట్లు మునుకపెట్టినవి.

ఉత్తర బర్మాలో సంప్రాబాంవద్ద మిత్రమండలివారి కాచిన సైనికులు జపాను సైనికులను కొందరిని చాటున దాగియుండి చుట్టుముట్టిరి.

బర్లిన్ పై బ్రిటిషు విమానదాడి

రూరు జెకోస్లావకియాలలో లక్ష్యాలపై బాంబులు

లండన్, మే 14:— బ్రిటిషు విమానాలు నిన్నరాత్రి బర్లిన్ పట్టణమును బాంబుచేసెనని అధికారికవార్త తెలుపబడెను.

బర్లిన్‌పై యిప్పటికి 62 దాడులు జరిగెను. వెనుకటిదాడి ఏప్రిలు 20 వ తేదీని హిట్లరు జన్మదినమున జరిగెను. మార్చిలో బర్లిన్‌పై మూడుదాడులు జరిగెను. వాటి మూలమున జర్మనీ ముఖ్యపట్టణమునకు చాలనష్టము కలిగెను. బ్రిటిషు బాంబులు సుమారు 80 యుద్ధఫ్యాక్టరీలను పాడుచేసెను మార్చి 27 వ తేదీని జరిగినదాడిలో సుమారు 900 టన్నుల బాంబులు పడవేయబడెను.

ట్యూనీసియా విజయానికి పబ్లికు సెలవు

న్యూఢిల్లీ, మే 14:— బ్రిటిషు ఇండియా అంతటను మే 21 తేదీ పబ్లికు సెలవుదినముగా కేంద్ర ప్రభుత్వము ప్రకటించినదని నేడు వెలువడిన ఇండియా ప్రత్యేక గజటు తెలుపుచున్నది.

చంగైషేకుకు చర్చిలుగారి సందేశం

వాషింగటను, మే 14:— చంగైషేకుగారికి చర్చిలుగారు యీ క్రిందిరీతిగా సందేశమును పంపిరి.

ఆఫ్రికాలో మిత్రమండలి విజయమునకై అభినందించుచు చంగైషేకు పంపిన సందేశానికి ప్రత్యుత్తరంగా మిత్రరాజ్యాలు త్వరలోనే వైశాఖంలో జపానుసేనలను తరిమివేయగలవని తంతివార్త పంపిరి.

లీయులను గూడ సరిసమానముగ ప్రేమింపగల్గెను. భారతదేశమునందలి మహమ్మదీయుల భవిష్యత్తు అఖిలభారత స్వాతంత్ర్య సాధనపై నాధారపడియున్నదని ఆతని దృఢవిశ్వాసము. ఈ విషయమును గుర్తించిన మహమ్మదీయ ప్రముఖులీ దేశమున పల్వురుండవచ్చును. కాని, మతదురభిమానమును ప్రకోపింపచేసి, స్వలాభార్థము సాంఘిక ద్వేషముల వ్యాపింపచేయబడుచున్న ప్రస్తుత సమయమున, ఆ ప్రవాహమునకెదురొడ్డి అల్లాబక్షుగారినలె తమ సిద్ధాంతములకొరకు పోరాడుటకు ధైర్యముగ నిలువగల్గినవారు అరుదు. అల్లాబక్షుగారి హంతకులెవ్వరో ఇంకను పట్టుబడలేదు. ఈ హత్యకును, రాజకీయములకును ఎంతవరకు సంబంధము గలదో ఇంకను దెలియదు. కాని అల్లాబక్షుగారి దురంతమునకు గురిగావలసి పోయినదెవరు, స్వతంత్ర భారత నిర్మాతలలో అనల్ప మగు స్థానము నధివసించియుండెడివారు. భగవంతుడు వీరి ఆత్మకు శాంతి నొసగుగాక.

ట్యూనీసియా యుద్ధము

మిగిలిన సైనికులు లొంగిపోవుచున్నారు

ట్యూనీసియా యుద్ధంలో ఆఖరు దృశ్యములు

సిసిలీపై ఘోరమగువిమానదాడులు

లండన్, మే 14:— ట్యూనీసియాలో అచ్చటచ్చట మిగిలియున్న శత్రుసైనికులు యుద్ధ సామగ్రి సమర్పించి నేడు 11-45 గం॥ లొంగిపోయిరి. వారి నిలెక్కించుటతో ఫ్రెంచి సైనికులకు కాలము సరిపోవుచున్నది.

జర్మనులొకచోట పట్టుకొన్న ఫ్రెంచి పతాకను ఇరువురు ఫ్రెంచిసైనికులు కలియబడి యుద్ధభూమిలో లాగికొనిరి. ఫ్రెంచి హైకమిషనరగు జీరోగారికి దానిని ఒప్పచెప్పగా వారు అదిఏ ఫ్రెంచిదళమునకు సొంతమో అ ఫ్రెంచిదళమున కిచ్చివేసిరి. ఆ ఇరువురు ఫ్రెంచి సైనికులను గౌరవ బిరుదములచే ఉచితరీతిని సత్కరించిరి.

వాన్ ఆర్నింగారికిగురించిన వివరములు

ట్యూనీసుకు దక్షిణమున కొండల ప్రదేశములో తెల్లజెండాను ఎగురవేయుచు వచ్చుచున్న జర్మనులారీలు మొదట కనుపించెను. వాన్ ఆర్నింగారిక్రింద ప్రధాన సైనికాధికారిగా పనిచేయు కర్నల్ నాట్లీగారొక లారీలోనుండిరి. ఎట్టి మరతులు మీద వాన్ ఆర్నింగారి లొంగుబాటుర బ్రిటిషువా రంగీకరింతురో కనుగొనుటకు తాము వచ్చినట్లు నోట్లీగారుచెప్పిరి. ఆర్నింగారి జర్మనుసేన యావత్తు ఆయుధ సమర్పణముచేసి లొంగిపోవలెనను మరతును కాగితముమీద వైపుకొట్టి బ్రిటిషు అధికారులు నోట్లీగారికందిచ్చిరి. ఆర్నింగారు తాము స్వయముగా లొంగిపోవుటనుగురించి చెప్పిరేకాని వారిసైన్యము విషయమై వారేమియు తమతో చెప్పలేదని నోట్లీగారు బదులుచెప్పిరి. అందుమీద నోట్లీగారితోకలసి 4 వ భారతీయ సైనిక డివిజను అధిపతియు బ్రిటిషుసేనానియు ఆర్నింగారి శిబిరమునకుపోగా వారును ఆరీతిగా చెప్పిరి. జాలునుమూలల చెదరియున్న సైన్యమునకు తాటెట్టి ఉత్తర్వును అందజేయుట కష్టమనిరి. తాము క్రాసుగారును లొంగుచున్నట్లు తెలిపి అందుమీదట తమవద్దనున్న కివాల్వరులను ఇచ్చివేసిరి. అంతట బ్రిటిషు అధికారి వారిరువురిని బందీలుగా కారులో ఎక్కించుకొని తీసికొనివచ్చెను. దారిపొడవునను ఖైదీలైన జర్మను సైనికులును జర్మను సైనికాధికారులను బారులతీర్చి వారిపట్ల తమభక్తి విశ్వాసము ప్రకటించగా వారు గంభీర భావముతో స్వీకరించిరి. జర్మను సైనికాధికారుల దుస్తులు చాలా శ్రేష్ఠమైనవిగా నుండెను. శౌర్య ధైర్య ప్రకటనకుగాను వారు మున్నుపొందిన సువర్ణపతకములు దుస్తులందు అమర్చబడి యుండెను. నాజీదుర్మతియైనను వారు చేయు సాల్యూటులను ముచ్చటగా నుండెను. ఆర్నింగారు ఎడమచేతితో వారికి తిరుగు సాల్యూటుపెట్టి బ్రిటిషు శిబిరములోని కరుదెంచిరి. 3 ఏళ్లనుండి ఆఫ్రికాలో పోరుచుండిన భారతీయులకుట్యూనీసియాలోని జర్మనుసర్వసేనానియగు ఆర్నింగారిని పట్టుకొన్న గౌరవము లభించినది.

సిసిలీపై భీషణమగు విమానదాడి

సిసిలీలోని అగస్టాలేవుపైన నొప్ప అమెరికను విమాన సమూహము బయలుదేరి నిన్న అతిక్రమముగా దాడి సాగించెను.

ఒక్కరోజులో 2½ లక్షల టన్నుల బాంబులు

నిన్న ఒక్కరోజున అగస్టాపైన 2½ లక్షల టన్నులబాంబులు పడినవి. ఒకచోట ఇన్ని బాంబులు పడుట అపూర్వము. దాడి జరిగినది కగటిపూట. రేవులో నుండిన 20 మోటారు నావలకును బొగ్గు నిలవలకును విధ్వంసకరమగు బాంబు దెబ్బలు తాకినవి. వెళ్లిన అమెరికను విమానములలో ఒక్కటైనను నష్టముకాకుండ అన్నియు సురక్షితముగా తిరిగివచ్చెను. పెట్రోలు నిలవలను రేవులో వివిధభాగములను రూపుకనపడకుండ నాశనమయ్యెను.

సార్డీనియాపై అమెరికను విమానములు

ట్యూనీసియా సమీపమున, సిసిలీతో పాటు సార్డీనియాకూడ మిత్రవిమానముల దాడికు గురియగుచున్నది. సార్డీనియాలో కాగ్లియారీ ఇట్టి పట్టణములలో ముఖ్యమైనది. ఇటాలియనుల బొగ్గు పరిశ్రమకు ఇది కేంద్రము. ప్రేలుడుబాంబులు చిచ్చుబాంబులుకూడ నిన్న వర్షించబడెను. గ్యాసు తయారుచేయు యంత్రాలయ మొకటి పేలిపోయెను. రసాయనిక ద్రవ్యములు తయారుచేయు ఫ్యాక్టరీలో బయలుదేరిన ప్రేలుడుమంటలు 15 వేల అడుగుల ఎత్తునకు లేచెను. నూరుమైళ్ల దూరమునున్న వైమానికులకు కనపించెను.

ట్యూనీసియాలో పట్టుపడిన శత్రుసేనాసంఖ్య 17 కాని 15 కాదనియు, వారిలో 14 గురు జర్మనులు

బ్రిటిషు సేనలు యూరోపువైదొలగవు

ఇంగ్లాండు ప్రజలకు చర్చిలు సందేశము

వాషింగటను, మే 14:— శుక్రవారంనాడు చర్చిలుగారు ఇంగ్లండులోని ప్రజల నుద్దేశించి అమెరికాలో వాషింగటనునగర రేడియోలో ఇట్లు ప్రసంగించిరి:—

హిట్లరు పూర్తిగా చేమరతుగా లొంగిపోయేటట్లు మనము ఓడించేటంతవరకు శత్రుదండయాత్రభయం తొలగిపోదు. వైదేశం నుంచి శత్రువు ఇంగ్లండుమీదకు దండెత్తితే ఎటువంటి ఆధునిక యుద్ధపద్ధతులతో తయారుగా ఉండవలెనో అట్టి శిక్షణను ఇంగ్లండులోని స్వదేశీ రక్షకభటవర్గము (హోంగార్డ్సు) పొందియున్నది. శత్రువులు ఆకాశగోడుగులతో బాహుళ్యంగా ఇంగ్లండులో దిగవచ్చు.

హోంగార్డ్సు ప్రశంస

హోంగార్డ్సు సంఘమున కిది మూడవ వార్షికోత్సవం. అమెరికను సేనలతో సమానము అయిరోపా ఖండంమీదనే దండెత్తగల రోజులు సమీపిస్తున్నాయి. బ్రిటిషు యుద్ధవ్యూహము లన్నియు సమర్థంగా సాగవలెనంటే, ఇంగ్లాండులో అంతా సురక్షితంగా సుభిక్షంగా ఉండాలి. మన ఇంగ్లాండు దేశానికి 21 మైళ్ల దూరంలోనే జర్మను ఫిరంగులు ఇప్పుడు ప్రతిష్ఠింపబడియున్నవి. కొలది నిముషాలలోనే జర్మనులు ఇంగ్లాండుమీదకు విమానాలతో రాగలరు. మిత్రరాజ్యాలకు ఇంగ్లాండు యుద్ధతంత్రకేంద్రంగా ఉంది. అయినప్పటికీ అటువంటి ఇంగ్లాండు శత్రువులచే ముట్టడింపబడినరాజ్యంగా నేడు ఉంది. బ్రిటిషు సామ్రాజ్యానికంతకు ఇంగ్లాండు ప్రధానస్వావహార కార్యస్థానముగా ఉంది అపారమైన ఆయుధ సామగ్రిని తయారుచేస్తోంది. బ్రిటిషు నౌకాదళాని కిది జన్మస్థానం.

నేడు ఇంగ్లాండులోని హోంగార్డ్సులో 20 లక్షలమంది చేరియున్నారు. వారికి కావలసిన పరికరములతో పూర్తిగా ఆయత్తమైయున్నారు. కాబట్టి ఇంగ్లాండు పై శత్రువు దండెత్తుటయొక్క సాధ్యాసాధ్యములను గ్రహించుటకై ఇంగ్లాండులో మనము అందుకు ప్రతిక్రియగా ఎటువంటి బందోబస్తులను చేశామో గ్రహించాలి. బ్రహ్మాండమైన సేనను ఇంగ్లాండుమీదకు శత్రువులు తీసికొనిరానలసిన స్థితి ఏర్పడినట్లయితే మనకాదళానికి ఎక్కువ శత్రుసేన ఆహుతి కాగలదు. దేశంలో వున్న అమెరికను ఆంగ్లేయ మెట్టపటాలములకు కూడా చాలా కరకు ఆ శత్రుసేనలు బలియగును. ఆకాశగోడుగులతో దిగే శత్రుసైనికులు యీహోంగార్డ్సుభటులకు బలి అవుతారు.

అమెరికాతో సంప్రతింపులు

ఇంగ్లాండునూ అమెరికాయునూ నేడు సంప్రతించుచున్నవి. ఇకముందు ఎటువైపు మనసేనలు నడవవలెను? మనసేనల దండయాత్రకు తగిన ప్లానులన్నియు కట్టుదిట్టంగా తయారుకావాలి. అందుకొరకై ఉభయరాజ్యాల సైనికాధికారులు కలిసి సంప్రతిస్తున్నారు.

అతిసాహసంతో చిరకాలం శత్రువునెదిరించి పోరాడిన రష్యాకు, నైనాకు మనము కృతజ్ఞతాబద్ధులం. అనేక చిన్నరాజ్యాలు జర్మనులచే బానిసలుగా బంధింపబడియున్నను స్వాతంత్ర్య కాంక్షతో శత్రువును ద్వేషిస్తు ఉన్నాయి.

ఇంగ్లండులో మనకు చాలా మంచిసైనిక బలం ఉంది. అమెరికానుంచికూడా అపారంగా సేనలు రానున్నవి. త్వరలోనే ఈ సేనలన్నియు ఐరోపాఖండంమీదకు దూకగలవు. అనుకూలాత్రం కొరకై మనము యెదురుచూడవలెను. కనుక అట్టి దండయాత్ర సాగింపబడేకాలంలో ఇంగ్లండుయొక్క స్వదేశరక్షణ కార్యభారమును ఎక్కువగా హోంగార్డ్సు దళమువారే భరించవలెను. ఈ కార్యభారమును హోంగార్డ్సు వహిస్తే బ్రిటిషుసైన్యాలు అయిరోపా దండయాత్రకు పంపబడగలవు

ఇటాలియనులనీయు రాయిటరు ప్రత్యేక విలేఖరి తెలుపుచున్నాడు.

శత్రు విమాన నష్టము

ఉత్తరాఫ్రికాలో జరిగిన యుద్ధములన్నిటిలోను శత్రువు మొత్తము 2 వేల విమానములను మిత్రమండలి మొత్తము 770 విమానములను నష్టపరచుకొనెను.

మిత్ర విమానములు చేసినపని

ఎల్‌ఫిడమ్లీ కువుత్తరమున శత్రువు కొంతమొండి పట్టుదలతో పోరాడెను. ఆ మొండితనమును పరిచేసినది బ్రిటిషు విమానములు. ఒకసారి రెండుసారి ఒకసారిగా మూడుసార్లు జర్మనుసేనపై బాంబులవర్షము కురిపించెను. ప్రేలుడు మంటల బాంబుల మొత్తములు అణిగి ఆ స్థలము తిరిగి గుంటికి కనపించునప్పటికిదుర్గరగుంటపట్టెను. హతశేషులను జర్మనులు శరణు కోరుచు తెల్లజెండాలు పైకెత్తిరి.

కోస్తావ్యాపారం

ఉపసంఘం సూచనలు

మద్రాసు, మే 14:— కైళ్లపై వత్తిడి తగ్గించుటానికి గాను కోస్తామార్గాన ఎగుమతులు జరిపే విషయం కొంతకాలంగా మద్రాసుప్రభుత్వంవారాలోచిస్తున్నారు. ఇందుకోసం 1943 మార్చిలో ఒకసంఘాన్ని నియమించారు. వారు రెండుసార్లు సమావేశమై కొన్ని సూచనలు చేశారు. వాటిప్రకారం ప్రెసిడెన్సీ పోర్టు ఆఫీసరు కు సెంట్రల్ కంట్రోల్ ఉంటుంది. కోస్తామార్గాన ధాన్యాలు ఎగుమతిచెయ్యటానికి నిషేధం ఎత్తివేసే విషయంలోతప్ప మిగతా అన్ని సూచనలు ప్రభుత్వం అంగీకరించారు. నియ్యం ఈవిధంగ ఎగుమతి చెయ్యటానికి గ్రేయిను చేంజింగ్ ఆఫీసర్లు పర్మిట్లు ఇస్తారు. అని ప్రభుత్వప్రకటన తెలుపుతోంది.

చెన్నరాష్ట్రానికి స్టాండర్డు గుడ్డ

జూన్ మాసాంతంవరకు 189 లక్షల గజాల స్టాండర్డుగుడ్డను చెన్నరాష్ట్రానికి భారతప్రభుత్వం మంజూరుచేశారు. జూన్ మాస మధ్యానికిది బజారులోకి వచ్చును.

విమానదాడి హెచ్చరిక

మే 17 వ తేదీ సోమవారం ఉదయం 9 గంటలకు మద్రాసులో సైరను పెట్టు జరుగుతుంది.

కమ్యునిస్టు కార్యాలయం సోదా

డేవిడ్సన్ వీధిలోని కమ్యునిస్టు కార్యాలయాన్ని సిటీపోలీసు మొన్న సోదాచేసి కొన్ని అక్రమకరపత్రాలను పట్టుకుపోయారు. ఇంతవరకు పోలీసులు ఎవరిని అరెస్టు చేయలేదు.

పరీక్షా ఫలితాలు

1943 ఏప్రిల్‌లో జరిగిన మద్రాసు విశ్వవిద్యాలయ బి. ఎ. బి. ఎ. (ఆనర్సు) ఎం. ఎ. బి. ఎస్. సి. (ఆనర్సు) ఎల్. టి. బి. ఎ. ఎల్. సంగీత పరీక్షల ఫలితాలు రేపాల్ భవనాలవద్ద సోమవారం 17 వ తేదీ సాయంత్రం 3 గంటలకు ప్రచురిస్తారు.

వై. ఎం. సి. ఏ. రెస్టారెంటు
ఎస్ప్లనేడ్, మద్రాసు.
ఈ తడవ మీరు యీప్రక్క వచ్చేటప్పుడు, రుంచి నాంసాహార భోజనమునకు మా వై. ఎం. సి. ఎ. చిరునామాకు. పరిశుభ్రత, నాణ్యదనము, సౌకర్యములలో సాటిలేనిది.

"బోస్టన్" పాళీలు

బజారులోదొరకు ప్రశస్తమైన దేశీయపాళీలు. ఇండియా, సిలోనులకుసోల్ సెల్లింగ్ ఏజంట్లు: రామా అండ్ సన్సు, మాతుంగా, బొంబాయి.

ఉచితము

నెలకు రూ. 775/-లు గణించుకోండి

నెలకు రూ. 775/-లు గణించుకోవాలని సకుతూహలం వుంటే, మా రియల్ ఫ్రెంచిగోల్డు ఏజన్సీని సంపాదించుకొనండి. 6 తులాల ఫ్రెంచిగోల్డు ఒకజత ఫాన్సీగా జాలు, ఒకజత చెవిపోగులు, కొత్తమోస్తరు ఉంగరాలు రెండు శాంపిలుగా పంపబడును. వివరాలకు—ఆదరణాలు, ఎజన్సీవరకులు గల శ్యాంబలాల ఉచితం. నేడే వ్రాయండి. A(2-85)
THE ALLIED TRADERS,
(A. P.) P. B. 261, Lahore.

స్త్రీలు పురుషులను ఎట్లు వశ పర్చుకొందురు

పురుషులు తమతోటివారి ఆదరణ ఎట్లు బడయగలరు

మీ కాలేయమునుంచి ప్రేగులలోనికి అనుదినము రెండుపింట్ల పైత్యరసము స్రవించనిచో, మీరు తినిన ఆహారము మీ ప్రేగులలో కుళ్లిపోవును. ఇది మీ శరీరమునంతను చెరచును. మీ నాలుక, చర్మము పచ్చ పడును. మొటిమలు లేచును, కాంతివిహీనమైన కళ్లు, శ్వాస వాసనచేయును, రుచి తప్పును, అపానవాయువు ఉద్భవించును. తలతిరుగుడు, తలనొప్పి మొదలగునవి ప్రాప్తించును. మీరు చూచుటకసహ్యముగాను, దుర్వాసన వేయుచు, దీర్ఘాలోచనాతత్పరులగుదురు. ప్రతివారు మీ వద్దనుంచి వెళ్లిపోదలంతురు.

విరేచనకారులు పనిచేయవు. యేలన అవి ప్రేగులకొసలను మాత్రము కదల్చును, అది మీలో కుళ్లిన అల్మశమును పోగొట్టదు.

పైత్యరసముయొక్క ప్రవాహమే యీ కుళ్లిన కల్మషమును పోగొట్టును. ఈ పైత్యరసమును ఎక్కువగా స్రవించజేయు హానిరహితమైన మూలికల కొలదియే కార్టర్సు లిటిల్ లివర్ పిల్సు. కార్టర్సులో రసభస్మము లేదు. హానిరహితమయిన మూలికలసారమే గలదు. మీరు మీ అందమును తిరిగి సంపాదించుకొనవలెనన్న కార్టర్సు లిటిల్ లివర్ పిల్సును, నేటినుంచి ఆ విధానము ననుసరించి చేయండి. CARTER 40 M

రీతు - దేని ఏ కారణంవల్లనైనా నిలిచిపోయిన లుకుపోయాన్ని 6 గంటలలో తిరిగి చేయగలదు. రూ. 2/- సంగ్రహపరిచేందుకు "ఉదయిని" సహాయకరమైనది. శాస్త్రపరిజ్ఞానపత్రిక రూ. 3/8. తాత్కాలికం రూ. 2/- ఒ. పి. ఎ. 11 అధికం. బాబులు ఇంజినీరులు వ్రాయండి. ఒరిసాలాబొరేటరీస్ బి. పి. ఒ. పంపబడును.
Kaviraj S. K. Chakravorty, F.D.S. (M. A.) Sirajgunj, Bengal.

డెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) వారి
కుష్టు - సుఖ - చర్మ బొల్లి -
ఔషధములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరముల అనుభవముండుటచే, ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సగని పెట్టి, వేనకువేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
డెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (కాకినాడ) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

ఉచిత సలహా
ఎందుకు విచారము?
జీవయాత్రలో విచారాలను, కష్టాలను, అపజయాలను, ఆదుర్దా, దురదృష్టాలను జయించి, ఆరోగ్యం, భాగ్యం, సుఖము, ప్రేమ మొదలయినవి అనుభవించదలచిన నాకు వ్రాసుకోండి. దానికి విరుగుడు ఉచితంగా చెప్తాను. A (2-82)
SHRI KUMAR SWAMI
Post Box No. 233. LAHORE.

గొప్పరకం గడియారాలు
5 సంలు గ్యారంటీ, క్రోమియంకేసు చేతిగడియారము రూ 15-8-0 గోల్డెన్ రూ 16-8-0 స్త్రీల పైజా రూ18/- రోల్డుగోల్డు రూ 20/- రెక్టాంగ్యులర్ రూ 25/- 4 జాయల్సుగల రోల్డుగోల్డు 10 సంలు గ్యారంటీ. రూ 27/- ప్రశస్తమైనది రూ 30/- పోస్టేజి అణాలు 10/- ప్రత్యేకం. ఏ రెంటికి గాని ఆర్డరుయిచ్చిన పోస్టేజి ఉచితం.
H. DAVID & CO, P.B. 11424, CALCUTTA.

నెరసిన వెంట్రుకలు
పోగొట్టుకొనుడు
"వికలైక్ హైరాయిలు" (రిజిష్టర్డు)
వెంట్రుకలు నుండి నెరసినవి పరే, అమూలాగ్రంగా నల్లగా నగిమగిలాడునట్లు చేయును. ఇది 10 సంవత్సరములకు పైగా డాక్టర్లచే వాడబడి సిఫార్సుచేయబడినది. రంగుకేయడం మానెయ్యండి. నేటినుంచే వికలైక్ వాడడం ప్రారంభించండి. పెద్ది కీసా రు 3-4/-లు, చిన్నకీసా రు 2/- మూడుకీసాలు కొంటే పోస్టేజి ఉచితం.
ఏజంట్లు:—అప్పా అండ్ కో,
286, వైనాబజారురోడ్డు, మద్రాసు.
స్టాకిస్టులు:—సి. జే. సేత్, 2, బందర్ వీధి, మద్రాసు, న్యూ స్ట్రీట్, తిరుపతి



గ్రామోఫోన్ సూదులు
మార్కెటులో గెల్లశ్రేష్ఠమయిన సూదులు.

ఆరోగ్యముగా నుండుటకు కొన్నియమములు
క్షమించండి— అంతశ్శుచి అన్నింటికన్నా ముఖ్యమైనది!


లోనిపుటమునకును, ఆరోగ్యమునకును
ANDREWS
LIVER SALT
ఆండ్రూస్ లివర్ సాల్టు
ప్రయోజనకండిట్ట
131
యుద్ధపరిస్థితులవలన ఆండ్రూస్ లివర్ సాల్టు ప్రస్తుతం దొరకడమంలో కలగ నీయుమైనవిమయం. అంతర్జాతీయపరిస్థితులు సరిక్కడ్డ వెంటనే అది దొరకగలదు.

మదరాసు ధరలు

వేరుసెనగ

మద్రాసు, మే 15:—

(551 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగిడ్డంగులు)		
కొత్తరకం పెక్కిపప్పు ఆఫీసురకం	95-0-0	96-0-0
,, ,, ,,		
వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి చెక్కురకం	180-0-0	
ఎక్సుపెల్లర్	185-0-0	190-0-0
టెంకాయనూనె 88 పౌనులు గల డబ్బా 1-కి	17-12-9	
ఆముదము (మిల్ డిలెవరీ) ఎక్సుపెల్లరు		
పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ-రకం	220-0-0	225-0-0

పక్కెర

కాన్పూరు	48-7-6	48-11-9

బంగారు వెండి ధరలు

చెన్నపురి, మే 15:—		1-0 ఔ
పవరను 1-కి (టోకు ధర)	66-8-0	
పవరను 1-కి (చిల్లర ధర)	66-12-0	
పెట్లా బంగారు (తులం)	25-8-0	
గోల్డు మూసా తులము 1 కి	94-8-0	
నీమ వెండి తులము 100-కి (రాడి)	186-8-0	
వెండి తులం 1-కి	1-6	

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, మే 14:—

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	28-1/2	28-1/2
బ్రిటిష్ బార్ బంగారు పౌ.	8-9-0	8-8-0

లండన్ సస్తులేకులు

లండను, మే 14:—

	వెనుకటి ధర	నేటిధర
ఇంగ్లీషు సస్తులేకులు (ఇంగాట్సు)		
,, ,, పౌ	261¼	261¼
సులాంచేసిన డోరియా లేకులు (యస్. ఒ. బి. బొంబాయి) పౌ	25⅝	25⅝

లండను మారకము

లండను, మే 14:—

తంతెమీద	కడపటి ధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/2
,,	4.08¼	4.08¼
,, మాడ్రిడ్	40.8	40.8
,, మాంట్రియల్	4.43/4.47	4.43/4.47
,, బరన్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కొ)	1/5-31/32	1/5-31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/32

అవిశెనూనె లండన్ మార్కెటు

అవిశెనూనె (చమురుమాత్రం) (లండన్ హండ్రెడ్ వెయిటు)	46/6	46/6

"లివరైట్స్"
పిల్లల కడుపులో బల్లవ్యాధికి
టి. సి. యస్. గోల్డెన్ మెటల్ సినిలోలకులు

జత 1కి రు. 3/- 12 జతలవరకు వి. పి. ఖర్చు 10 అ. టి. సి. నాగలింగప్ప అండ్ కంపెనీ, 280, వాల్‌టాక్సురోడ్డు, పార్కుటౌన్, మదరాసు.
ఏజంట్లు:— శ్రీ కె. యస్. తిమ్మప్పశెట్టిగారు, గోపూజారి బిల్డింగ్సు, బెజవాడ.

దగ్గు
ఉబ్బసము
ఆయాసముమరియు
సకలమైనశ్వాసకోశవ్యాధుల
మీదను

అమోఘముగా పనిచేయును
కాశ్మీర్
అన్నిచోట్లదొరకును
స్టాకిస్టులు: ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127, మద్రాసు.

నైరుతి పసిఫికు

శత్రు స్థావరములపై విమానదాడులు

వాషింగటను, మే 14:—

నైరృతి పసిఫికు ప్రాంతమున కాపాలీ మీద అమెరికను లిబరేటరు విమానములు బాంబులు వేసినవి. సాలమన్సులో రస్సెల్ దీవిదగ్గర 25 జపాను జీరో విమానముల నెదుర్కొని వాటిలో పదహారింటిని కూల్చెను. అమెరికను నష్టము 5 విమానములు మాత్రమే.

న్యూబ్రిటనులో రాబాలు విమానాశ్రయములపైనను, డాంపియరు అగ్రము దగ్గర జపాను బోట్లపైనను కేప్‌గ్లస్టరు విమానాశ్రయముపైన పగటిపూట రెండు సార్లును న్యూగినీలో మడాంగు మీదను ఫింషెన్‌హాఫెన్ మూబోకోపు యాటముల మీదను మిత్రవిమానములు బాంబులు వేసినవి.

మోర్సుబీపై జపానువిమాన దాడి

న్యూగినీలో మిత్రవశమందున్న మోర్సుబీపైన రెండు జపానువిమానములు వేసిన బాంబులు పొదలలో ప్రేక్షకులకు ఎవ్వరికి ఎట్టి అపాయమును కలుగలేదు.

ట్యునీసియా లో ఇటలీసైనిక నష్టం

లండన్, మే 14:—

రోమురేడియో ఇట్లుప్రకటించెను:—

ఇటలీ యుద్ధశాఖామంత్రి ఇటు చెప్పెను ట్యునీసియా యుద్ధంలో ఇటలీకి 10 డివిజనుల సేన నష్టమైంది. 6 సరు సేనానులు 28 మంది కర్నల్సు ఖైదీలైరి. అనటి ఇటలీ సేనలు వీలైనంత శీఘ్రంగా ఇటలీకి తిరిగిరప్పింపబడెను. మాంటెనిగ్రో కోస్తామీదను డాలమాషియా యుగోస్లోవియా కోస్తాలమీదను బ్రిటిషు అమెరికను సేనలు దిగకచ్చు. అందువల్ల అక్కడను ఇటలీసేనలు ఎక్కువగా చేర్చబడెను స్పెనులు లేమనింగు ఏర్పాట్లు చేయబడినవి. యూరోపు మీద కదం దండెత్తు త్రజరుగవచ్చును ఇటలీ విమాన శాఖామంత్రి ఇట్లుచెప్పెను. 18500 మంది ఇటాలియను వైమానికులు ఆఫ్రికాయుద్ధంలో ఇటలీకి నష్టమైనారు కొత్తరకపు విమానాలను బ్రిటిషువారివలెన అమెరికావారి వలెను ఇటలీ తయారుచేయలేకున్నది,

ఇటలీ నౌకాశాఖామంత్రి ఇట్లుచెప్పెను: ఏషియాటికు సముద్రంలో బ్రిటిషువారు మంచుగనులను నాటియున్నారు.

ట్యూనీసియాలో ఖైదీలగు శత్రుసైనికులు

ట్యూనీసియాలో ఖైదీలుగాపట్టుకోబడిన శత్రుసైనికులు అమెరికా సంయుక్తరాష్ట్రములకున్నూ దక్షిణ అమెరికాలోని కొన్ని రాజ్యాలకున్నూ తీసికొనిపోబడుదురు అని రూజువెల్టు చెప్పెను.

సినిమా పారిశ్రామికులకు ముదిఫిలిం సప్లయి

న్యూఢిల్లీ, మే 14:—

ఇండియాలో గల సినిమా పారిశ్రామికులకు 1943 సంవత్సరంలో విశేషముగా యుడి సినిమా ఫిలిములను సప్లయి చేయుటకు ఇండియా ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నది. అయితే యీ ఫిలిములందు చాలాభాగం యుద్ధప్రచారఫిలిములు తయారుచేసి ప్రదర్శించాలనే మరతును ఇండియాప్రభుత్వం విధిస్తున్నది. అన్ని సినిమాలలో 1943 సెప్టెంబరు 15 నుండి కనీసం 2000 అడుగుల యుద్ధప్రచార ఫిలిములు తప్పక కార్యక్రమములో చేర్చబడెదని ప్రభుత్వం విధిస్తున్నది.

బెంగాలు కొత్త అడ్వకేటు జనరలు

కలకత్తా, మే 14:—

వైస్రాయిసంఘసభ్యుడుగా నియమింపబడిన సర్ ఏ. కే. రాయిగారికి బదులుగా బెంగాలు అడ్వకేటు జనరలుగా శ్రీ యస్. యం. బోసు బార్-ఆట్-లా గారు నియమింపబడ్డారని తెలుస్తున్నది. ఈ నియామకం విషయమై అధికారప్రకటన త్వరలో వెలువడగలదు యెంచబడుచున్నది.

ఇండియాప్రభుత్వ ఋణము

న్యూఢిల్లీ, మే 14:—

4910 సంలు జూను 4 వ తేదీని జారీ చేయబడిన వడ్డీలేని ఇండియాప్రభుత్వపు ఫిన్సు బాండ్లకు కాలపరిమితి యనుమూడేండ్లు రాబోవు జూను 10 వ తేదీతో ముగియుననియు, అట్టి బాండ్లు కలవారు పైకం తీసుకొనుట గాని లేక మళ్లీ ఋణపత్రాలు తీసికొనుట గాని చేయవచ్చునని ప్రకటింపబడుచున్నది.

ఇండియాకు అమెరికానుంచి మోటారులు

లండను, మే 14:—

అరువు కవులు యేర్పాటుప్రకారం అమెరికా దొరతనంవారు యిండియాకు మూడు వేల మోటారుబళ్లను పంపారు. అవి దారిలో వున్నాయి.

రహస్యంగ వైరులెసు స్టేషను ఏర్పరచుట

బొంబాయి కేసు శిక్షలు

బొంబాయి, మే 14:—

బొంబాయిలో విఠల్దాస్ ఎస్. ఖాకె, విఠల్దాసుయుఖేరీ, ఉషా మెహతాకన్య, చంద్రకాంత బాబూభాయియుఖేరీ, నానకు మొతువానగార్లు అయిదుగురున్న వక కుట్ర సంఘంగా యేర్పడ్డారు. ఈ జట్టుకు ఖాకెగారు నాయకుడు. ఇతడు రహస్యంగా వక వైరులెసు స్టేషనును యేర్పరచి వార్తలను పంపుచూవుండేవాడు. అది యితనిస్వాతం. దానినితడే కాపాడుచూవుండేవాడు. ఈ జట్టువారు చాలా గొప్ప నేరాలను చేశారు అని పోలీసువారు యీ అయిదుగురుమీదను దేశ రక్షణ చట్టంలో చాలా సెక్షనులక్రింద సెలిగ్రాఫుచట్టంక్రింద, పీనలుకోడు క్రింద కేసుచేశారు. బొంబాయిహైకోర్టు జడ్జీలలో ఒకరైన న్యాయమూర్తి ఎస్. ఎస్. లోకరుగారు స్పెషలుజడ్జీగారు యీ కేసును విచారణచేశారు. మొదటి ముద్దాయి ఖాకెగారికి అయిదేళ్లున్నూ మూడవ ముద్దాయి మెహతాకన్యగారికి నాలుగేళ్లున్నూ నాల్గవముద్దాయి చంద్రకాంతగారికి ఒక సంవత్సరమున్నూ కఠినశిక్ష వేశారు. రెండవ ముద్దాయి విఠలదాసుగారిమీదను అయిదవ ముద్దాయి మెతవారేగారిమీదను కేసు రుజువుకాలేదని వారిమీద కేసుకొట్టేశారు. ఈ కేసు విచారణ నాలుగువారాలపాటు జరిగింది. (ఆ. ప్రె)

రామచంద్ర పండేగారి అరెస్టు

అలహాబాదు, మే 14:—

అలహాబాదులో భారత కాంగ్రెసుసంఘ కార్యాలయంలో చెనక కొంతకాలం కార్యాలయకార్యదర్శిగా పనిచేసిన రామచంద్రపండేగారిని అలహాబాదుకు చేరువనున్న వక గ్రామంలో అరెస్టుచేశారు. పండేగారిని చెరసాలలో సెక్యూరిటీ ఖైదీగా వుంచుతారని తెలిసింది.

భూముల స్వాధీనం

సూరతుజిల్లాలో బోంసీతాలూకాలో హజీరాగ్రామంలో కొఫురంవున్న బాబూభాయిమన్న బాయిగారిని అరెస్టుచేయడానికి మేజస్ట్రేటు వారంటును జారీచేశాడు. బాబూభాయిగారు పరారీ అయినారు. అందువల్ల ఆయన భూముల నన్నిటిని దొరతనంవారు వశపరచుకున్నారు.

ఊరేగింపులో చేరినందుకు శిక్ష

అహమదాబాదులో ఈ నెల 9 తేదీ జరిగిన ఊరేగింపులో చేరినందుకు చెనక గుజరాతు విద్యాపీఠంలో ప్రొఫెసరుగా పనిచేసిన అమృతలాలు పాఠేఖుగారికిన్నీ మరి 8 కిన్ని, అహమదాబాదులో మేజస్ట్రేటు ఈ వారికి శిక్షవేశాడు. ప్రొఫెసరుకు 4 నెలల కఠిన శిక్షను 200 రు జుర్మానాను, జుర్మానాను చెల్లించకపోతే అదనంగా మరి 2 నెలలు కఠినశిక్షను వేశాడు. తక్కిన 3 కిన్ని చెరి 8 నెలలు కఠిన శిక్షను చెరి 200 రు జుర్మానాను, జుర్మానాను చెల్లించకపోతే అదనంగా చెరి 1 నెల కఠినశిక్షను వేశాడు.

కాకితంసప్లై

ఆంధ్రదేశ ముద్రాపకుల తీర్మానం

బెజవాడ, మే 14:—

ఈ నెల 11 వ తేదీని బెజవాడలో నాదర వెంకటరావుగారి అధ్యక్షతక్రింద ఆంధ్రదేశంలోని ముద్రాపకులున్ను ప్రకాశకులున్ను సమావేశమైనారు. అచ్చువేసేనిమిత్తం కాగితాలు దొరకడమేలేదని వెంకటరావుగారు తమ ఉపన్యాసంలో తెలిపారు.

తీర్మానం

సభలో ఈ క్రింది తీర్మానం ఆమోదింపబడెను:—

పాఠశాలలకు కావలసిన పుస్తకాలను అచ్చువేయించి విక్రయిస్తూవున్నవారికి కాగితాలవిషయంలో యిప్పుడు చాలా గొప్ప యిబ్బంది యేర్పడ్డది. మదరాసురాష్ట్రానికి రీజనలు కంట్రోలరుగా నియమించబడిన అధికారి యీ యిబ్బందులను పూర్తిగా తెలుసుకోవాలి. కలకత్తానుంచి కాగితాలను వాతేరు మీదుగాగాని అవసరం కలిగితే నాగపూరు మీదుగాగాని బెజవాడకున్ను కాకినాడకున్ను తీసుకొని రావడానికి కావలసిన రైల్వేవాగనులను యీ అధికారి పనిమీద కందరికిన్నీ సమకూర్చవలెను. వీరికి వెంటనే కాగితాలు విస్తారంగా లభించకపోయినట్లయితే అచ్చువేయడంతోను ప్రకటించడంతోను సంబంధించిన వ్యాపారమంతాకూడా పూర్తిగా నిర్మూలమైపోతుంది. పెక్కువేల మందికి పనులేకుండా పోతాయి. పాఠనీయగ్రంథాలు దొరకవు అందువల్ల చాలా పాఠశాలలను మూసివేయవలసిన పరిస్థితికూడా కలుగుతుంది. కాగితాలను తయారుచేస్తున్న మిల్లులవారు న్యాయమైన అంశాలను (క్రోటాను) నిర్ణయించి ఈ వ్యాపారం చేసేవారికి సకాలంలో సహాయం చేయవలెనని సభవారు కోరుతున్నారు.

రు 250 లు బహుమతి
మీ భార్యగాని, భర్తగాని యెంత కఠిన హృదయులైనను, యీకవచం వాడిన, మీకు లొంగిపోదురు. దీనిని ధరించినవారికి, దుష్టగ్రహాల ప్రాబల్యంపోయి అన్నివిధాలయిన జబ్బులు, అపాయాలు, తప్పిపోయి, భాగ్యం పరీక్షల్లోను, వ్యాజ్యాలలోను, పర్వీసులోను, లాటరీలోను జయం చేకూరుతుంది. అంతేగాక శత్రువులభయం వుండదు. సంతానప్రాప్తి కలుగుతుంది. ఒక రాగికవచం వెల రు. 1, 1-4-0. 3 ఒకేసారి కొంటే రు. 3. వెండిది రు. 1-15-0, బంగారుది రు. 3-12-0. సెం. ర స్పెషల్ రు. 5, పోస్టేజి అధికం.
మరా:—అది పని నెరవేర్చకపోయిన ఖరీదు వాపసుచేయబడును. ఇవి బూటకమని ఋజువుచేయువారికి రు 2500 లు బహుమతి. 2 (2-79)
RISHI JOTISH ASHRAM,
(A. Pt.) PUTLIGHAR, AMRITSAR.

మరొక జయప్రదమైన సంవత్సరం
1942 సంవత్సరములో
క్రొత్త వ్యాపారం
రూ. 9,50,00,000 లకు మించినది
ఇండియాలో గొప్పదియు, బలిష్ఠమైనదియు నగు ఈ జీవిత భీమాసంస్థ గావించుచున్న సేవ, రక్షణలయందు గల ప్రజావిశ్వాసము, ఆదరణాభివృద్ధికి యిదే నిదర్శనము
ఓరియంటల్
గవర్నమెంటు సెక్యూరిటి లైఫ్ అస్యూరెన్సు కం॥ లిమిటెడ్.
ఇండియాలో స్థాపితము. 1874. హెడ్డాఫీసు : బొంబాయి.
బ్రాంచి ఆఫీసులు:-ఓరియంటల్ బిల్డింగ్సు, ఆర్మీనియన్ వీధి. జి.టి. మద్రాసు.
"గ్రేస్ విల్లా", ప్లేసన్ రోడ్డు, గుంటూరు.

ఆఫ్రికానుండి అక్షసేనలు తరుమబడినవి

ఒక లక్ష యాభైవేల శత్రువులు ఖైదీలు చేయబడిరి.

చాలా యుద్ధసామగ్రి చేజిక్కినది.

విజయము ద్వారా స్వాతంత్ర్యము ప్రాప్తించగలదు

సంపూర్ణవిజయముకొరకు
ఇంకొక్కమారు
ముందంజ వేయండి.
మీశక్తికొలది సాయము చేయండి!

విక్టోరియా
రింగ్ లూబ్రికేటెడ్ సెంట్రిఫ్యూగల్ పంపులు
10 మొదలు 100 అడుగులు ఎత్తువరకు నిమిషమునకు 32 మొదలు 500 గ్యాలనులవరకు నీరు తోడును.


బెల్టు, మోటార్లతో పనిచేయు క్రొత్తరకం, సింగిల్ - స్టేజ్ లూబ్రికేటెడ్ సెంట్రీఫ్యూగల్ పంపులు, ఎన్నో రకాలున్నవి. వీటి ఖరీదు చాలా తక్కువైనా తింటాలు పెట్టకుండా పని చేయును. సాగుబడికి, సాధారణ నీటి సరఫరాకు, పారిశ్రామిక యంత్రాలకు బాగా పనికివచ్చును. 65 అడుగులు మొదలు 75 అడుగులవరకు నీరులాగును. మొత్తం హెడ్డు 100 అడుగులు. నడపటం చాలా సులభం.
పైవాటికి, తదితర అన్నిరకాల యంత్రపరికరాలు, పంపులతో సహా, సరఫరాకు భోగట్టాలకు వ్రాసి తెలిసికొనవచ్చును.
మెసర్సు పి. నటేశ మొదలియార్
59, బ్రాడ్వే, : : ఫోన్ : 2224, : : మద్రాసు.
ఫోండిరీ:
నటరాజన్ ఇంజనీరింగు వర్క్సు & కండిమెంటు ఫ్యాక్టరీ,
5 & 17, లాయర్ చిన్నతంబి మొదలీవీధి,
కొండితోప్, మద్రాసు. టెలిఫోన్: 3380
మెషీనరీ బ్రాంచి ఆఫీసు:
17, ఎర్రకాలువ స్ట్రీటువీధి, మదురాసు.
టెలిఫోన్: 8245

జ్యోతిషము

5 ప్రశ్నలు వ్రాసి కవరులో యుంచి సీల్డుచేసి పంపిన దేవీముహూర్తచే ఫలితములు వ్రాసి మీసీల్డ కవరుసహా పంపుటకు రు 1/8/- సం॥ర ఫలితం నెలవారీ రు 1/12/-.
పండిత నేమాని సోమేశశర్మ, కాకినాడ.

ఉచితం

రోజుకు రు 10/- లు సంపాదించుకోండి సిబ్బంది అవసరంలేదు. 4 గాజులు, పత్ కంతో ఒక నొలును, క్రొత్తరకం రెండు ఉంగరాలు, 2 చెవులపోగులు, 6 తులములు న్యూగోల్డు ఏజంట్లకు కాంటిల్ కెట్టుగా పంపుతాము. కేటలాగు వివరాలు ఉచితము.
IMPERIAL NEW GOLD SUPPLY CO., Rly. Road (A. P. M.) Lahore.
G (2-81)

భోజనానంతరం నిద్దరమత్తు?

మీ కళ్లు మూసుకుపోతూ, తల వాలిపోతూ వుంటుందా? కడుపులో బరువుగాను, బిగపట్టినట్లు వుంటుందా?
ఇది కడుపులో చేరిన అమ్లం వల్లనే వస్తుంది. అపాన వాయువును పుట్టించి, ఆరోగ్యాన్ని చెడగొట్టుతుంది.
ఈ సంకటాన్ని పోగొట్టుటంకూడికై మగ్నేషియా, 'Bisurated' Magnesia దూగ్ధాంబర మిశ్రమాన్ని తీర మాత్రలుగాని పుచ్చుకోవండి. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia అన్నాన్ని పోగొట్టి, బాధనువారించును. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మిక్కిలి మంచి ఆరోగ్యం నుంచుతుంది. బైసురేటెడ్ మగ్నీషియా 'Bisurated' Magnesia మిక్కిలి అందరివద్దనూ లేదా లభించు వర్తకులవద్దను దొరకును.

బైసురేటెడ్ మెగ్నీషియా

నం. 818,

పరమప్రయోజనముగా ప్రదర్శింపబడుచున్నది!
14-5-43 శుక్రవారం నుంచి
సెలెక్టులో
శని, ఆదివారాలలో మా॥ No. 2.45 మ్యాటినీ.
ప్రతిరోజు రెండాటలు:
సాయంత్రం గం 6-15, రాత్రి 9-30 లకు.
కూర్చుండిన టిక్కెట్లధరం ఆరుగు తరగతి రు. 0-4-6.
వాహినీవారి గొప్ప చిత్రం
భక్త పోతన

స్త్రీల హిస్టీరియా వ్యాధిని తెల్లబట్ట, నడుమునొప్పి, ఋతుసంబంధ వ్యాధులను తప్పక పోగొట్టి
విజయ సింధూరము
మంచి బలమును కలుగజేయును
శ్రీ కృష్ణ ఆయుర్వేదఫార్మసీ, ఏలూరు.

పక్షవాతమునకు అమోఘమయిన
క్షీరబల 101 సార్లు ఆవర్తితము
అయువర్ధనము
వాడియాడుకు, తృప్తిచెందుకు.
ఆయుర్వేదాచార్య ఎం. మాధవమీనన్, ఎ. ఎం. ఎ. సి. కాలనట్టింగు ఫిజిషియన్.
మలబార్ ఆయుర్వేదిక్ స్టోర్సు
107 బ్రాడ్వే, మదరాసు

WHITE HORSE
PERFUMED BATH POWDER
నిత్యస్నానానికి
THADE MARK REGISTERED.
INDO COMMERCIAL SYNDICATE, VIJAYAPURAM. S. INDIA.

ఆంధ్ర సాహిత్య పరిణామం

పంథాలలో భిన్నత్వమున్నా ఆశయాలలో ఐక్యత కనపడుచున్నది

ఏలూరు సాహితీమండలి వార్షికోత్సవంలో ప్రసంగాలు

ఏలూరు, మే 9:—

ఏలూరు సాహిత్యమండలి చతుర్థ వార్షికోత్సవము ఈ నెల 6, 7 తేదీలలో కాస్మా పాలిటన్ క్లబ్బు ఆవరణయందు నిర్మింపబడిన పందిరియందు శ్రీ పింగళి లక్ష్మీకాంతం గారి అధ్యక్షతను అతివైభవముగా జరిగినది.

వార్షికోత్సవమునకు యితర ప్రాంతముల నుండి శ్రీ వేదుల సత్యనారాయణ, శ్రీ పిలకా గణపతి శాస్త్రి గారు, శ్రీ కంగల శ్రీరామచంద్రాని, శ్రీ పువ్వాడ శేషగిరిరావు, శ్రీ నోరి నరసింహశాస్త్రి, సింగరాజు సుబ్బారావు మున్నగు పండితులు కలువురు సభకు విచ్చేశారు.

స్వాగతోపన్యాసము

మండలి అధ్యక్షులు శ్రీ కలగర నాగభూషణచౌదరిగారు అధ్యక్షులకు, పండితులకు, సభికులకూ స్వాగత మొసంగుచూ ఈ మండలియందు, పూర్వ కవిత్వపద్ధతి నభిమానించువారు, నవ్య కవిత్వాభిమానులు, ఇటీవల పొడచూపుచున్న మరీ క్రొత్త పద్ధతుల ననుగమించువారు సభ్యులుగా గలరనీయూ, యైనను, అందరూ సాహిత్య సేవయే పరమావధిగా, సామరస్యముతో పనిచేయుచూ, మండలిద్వారా సాహిత్య సేవ చేయుచున్నారనియూ నుడివిరి.

సభారంభకులుగా రావలసిన శ్రీ పువ్వయ్యగారు జమీందారుగారు కారణాంతరముల వలన రాజాలనందున, శ్రీ పెన్మెత్స రామరాజు గారు సభను ప్రారంభించిరి.

కార్యదర్శి వివేదిక

అనంతరము మండలి కార్యదర్శిగారైన శ్రీ భోగరాజు బుచ్చిరామయ్యగారు మండలి తదంతర్గత కార్యనివేదిక జదివి వినిపించుచూ, మండలి ఏర్పాటుచేసినవభలు, కవిత్వగోష్ఠులు, నాటకశాఖవారు గావించిన కృషి మున్నగు వివరముల దెల్పి, మండలికి 1500 గజముల స్థలమొయిచ్చిన పురపాలకసంఘమువారికిని, సుమారు 500 రూపాయలకగల విరాళ మొసంగిన నవ్యసాహిత్య పరిషత్తు వారికిని కృతజ్ఞతాభివందనములు దెల్పిరి.

అధ్యక్షోపన్యాసము

అనంతరము అధ్యక్షులైన శ్రీ పింగళి లక్ష్మీకాంతంగారు అధ్యక్షోపన్యాసము నొసంగుచూ, సామరస్యమునకన్న నైజమనస్యమే ప్రాబల్యము గాంచుచున్న ఈరోజులలో పరస్పర భిన్నాభిప్రాయములకు సహనముకన్న వివాదకారణములుగ గహింపబడి ఈరోజులలో సాహిత్యమండలి సభ్యులు భిన్నాభిప్రాయులయ్యు, సామరస్యముతో పనిచేయుచుండుట ముదావహమని నుడివిరి.

నిజంగ భేదంలేదు

శ్రీ చాదరి గారు నుడివినటుల కవులలో మతములనియనుటయు కృతుగాకపోయినను నూనూతరగతుల లేకదశల క్రింద విభజింపదగునని యు నన్నయ మొదలు తిరుపతి వెంకట కవుల కాలమువరకూ ప్రాచీన సంప్రదాయము ననుసరించు కవుల క్రింద నూ కర్వాత అప్పటినుండి ప్రస్తుత సంగ్రామ ప్రారంభమువరకూ ఆధునిక కవుల తరగతి క్రింద, యుద్ధ ప్రారంభమునుండే ప్రచారములోనికి వచ్చిన మరీ అర్వాచీన కవుల నొక తరగతి క్రింద విభజించుటకు అవకాశమున్నదనికి. ఈ మూడు తరగతులవారికి నిజముగా భేదములేదు. ముగ్ధరు ఒకసత్యాన్నే నిరూపించి ప్రదర్శించుటకే ఏర్పడ్డారు. సత్యనిరూపణమే సాహిత్యదర్శనం. గాన ఒకరు ప్రబంధంవ్రాసినా, మరొకరు నాటకంవ్రాసినా, యి కొకరు, కవలగాని, చిన్నకథగాని, గీతముగాని వ్రాసినా, అందరి గమ్యస్థానమూ ఒకటే. సాధన సంప్రదాయములలోనే భిన్నత. ఇవన్నీ సాహితీ సరస్వతి యొక్క భిన్న భిన్న వేషములుమాత్రమే. ఇట్టివానిలో ఒకటి మరొకదానికన్న ఆధిక్యత ఎట్లుండును.

పరిణామం

నిజముగ విచారిస్తే, నన్నయ మొదలు పంకజేశ్వరశాస్త్రిగారి వరకున్న కాలంలోనే ఆంధ్రసాహిత్య సరస్వతి రెండుమూడు వేషములు ధరించినది. ముఖ్యముగా అందు మొదటిమార్పు, అల్లసాని పెద్దనతో ప్రారంభమైంది. వారితో ప్రబంధయుగం ప్రారంభమైంది. అంతేవరకూ వాఙ్మయమంతా పురాణేతిహాసాలు, భిన్న పురాణములు మున్నగు ధార్మికగ్రంథసముదాయమే. వాని యందలి రసమున్న ధర్మబోధపాలే ఎక్కువగ నున్నదని, ప్రత్యేకము రసమునే పోషించి నూతనమార్గము త్రొక్కవలెనని, ఆంధ్రసారస్వతంలో భారములేని సుందర రూపమును నిర్మింపవలెనని, ప్రాతవాఙ్మయములో రసస్ఫూర్తిగల ఘట్టముల నేరుకొని పెద్దన ప్రబంధయుగానికి అనగా తెలుగులో Romantic poetry కి పునాది వేశాడు. ఈపంథా తరువాత, మధురతరమగు కావ్యాలు రచించిన తంజావూరుకవుల గ్రంథాలు చదివితే తెలుస్తుంది.

కాని, తరువాత క్షీణయుగంలో వ్రాయబడిన ప్రబంధాలలో, మరల రసస్ఫూర్తి లోపించి, చాలవరకూ భాషతో జిలుగుపని చేయడంతోటే కవులు సంతృప్తిపడడం ప్రారంభించారు. అందువలన మూల వాసికి ప్రతిఘటన బయలుదేరింది.

భావకవిత్వం

ఇటీవల ఈ ప్రతిఘటన ప్రాతిపదికగా బయలుదేరిన కవిత్వం, భావకవిత్వంఅనే పేరుతో వ్యవహారంలోనికి వచ్చినది. ఏ కవిత్వమైనా భావంలేకుండా ఉంటుందనరాదు గాని ఈ కవుల నిజమైన యుద్దేశం, కవిత్వం, కేవల భావంతో సంతృప్తిపని కాకుండా, Poetic emotion తో వుండాలని. అపుడే కవిత్వం లలితకళక్రింద పరిగణింపబడుతుంది. ప్రబంధయుగం ప్రారంభించిన పెద్దన అభిప్రాయం కూడా ఈ విధంగానే యుండియుంటుంది.

కనుక ఈ నూతనపంథాలను త్రోసివేయుటకు, సమకాలీనులను చేయలేని, చేయతగని పని, కాలమే నిర్ణయించగలదు. అని శ్రీ లక్ష్మీకాంతంగారు రుపన్యసించిరి.

చిత్రకళా ప్రదర్శనం

అనంతరం ఈ సందర్భములో ఎర్పాటు చేయబడిన చిత్రకళాప్రదర్శన ప్రారంభోత్సవమును, శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు గారు గావించిరి. చిత్రకళాప్రదర్శనమందు శ్రీయుతులు దేవరకొండ శ్రీరామమూర్తి, ముళ్ళపాటి కృష్ణమూర్తి, పిలకా నరసింహమూర్తి, శ్రీమతి పి. సీతాదేవిగార్ల చిత్రములు ప్రదర్శింపబడెను.

రాత్రి మండలివారు, శ్రీగుడిపాటి వెంకటచలంగారిచే రచింపబడిన "శశాంక" నాటకమును ప్రదర్శించిరి.

రెండవదిన కార్యక్రమము

ఏలూరు, మే 10:—

రెండవనాడు మండలి వార్షికోత్సవసభకు శ్రీ పి. లక్ష్మీకాంతంగారి అధ్యక్షతను సమావేశమైనపుడు శ్రీ వంగల శ్రీరామచంద్రాని గారు నేటికవిత్వమును గురించి యుపన్యసించిరి. అనంతరము శ్రీ గుండిమెడ శ్రీరాములుగారు, శ్రీ వేదుల సత్యనారాయణ గారు కావ్యపఠనము గావించిరి.

మధ్యాహ్నం శ్రీ అత్తులూరి సర్వేశ్వరరావుగారు నవ్యకవిత్వమును గురించి యుపన్యసించిరి.

శ్రీ వేదుల సత్యనారాయణగారు

తరువాత శ్రీ వేదుల సత్యనారాయణ గారు కవిత్వతత్వమును గురించి యుపన్యసించుచూ తేనుకూ నవ్యకవులుకూ ఎందులోనూ భేదాభిప్రాయము లేదనుచు ఇట్లు చెప్పిరి:—

అందరూ సౌందర్యోపాసకులే. మేము చీకటిని కాటుకతో పోల్చిన, ఒక నవ్యకవి సిరాతో పోలుస్తాడు. వర్ణనలోనూ, కవితావస్తు సంచయంలోనూ భేదంగాని యిద్దరి ఆశయాలూ ఒకటే. ఏకవియైనా పేదవారి బాధను అర్థంచేసికోగలడు. అందుకనే రకకూలీల్లారా లేవండి అని అరిచినంతనే లాభంలేదు. "మీరంతా ఊపప్రపంచంలో విహరిస్తారు. కూలీల, సామాన్య ప్రజల జీవితాన్ని విస్మరిస్తున్నారు." అని మమ్ముల విమర్శించే పెద్దలు, వారు అట్లు చేయుటలో తొక్కుచున్న పంథాలు ప్రత్యేకత ఈ వేదికపైనుండి నిరూపిస్తే సంతోషిస్తాం. మేమంతా ముందుకు వెళ్తున్నాం అనుకోటంలో వారు పొరబడుచున్నారు. మేమూ, కొన్ని ఏండ్లక్రిందట మామందువారికన్న అధికులమని, క్రొత్త పంథాలను కనిపెట్టుచున్నామనే దురభిప్రాయంతో బయలుదేరాం. కాని క్రొత్త విషయ మేమి మేము కనుగొన్నది లేదని గ్రహించాం. రాయప్రోలు లేఖినిని దాటిన వస్తువు ప్రపంచంలో లేదు. అయినా రాయప్రోలు ఏ కవిసమయాన్ని ఉల్లంఘించలేదు. పూర్వకవులు తమ సమాజపరిస్థితివిషయమై వర్ణింపలేదు. ఎంతసేపూ మహారాజులు, మున్నగువారి వర్ణనలోనే తమ కవిత్వమంతా ఉపయోగించారని నిందిస్తున్నారు కొందరు. కాని వాస్తవముగా వన్నయ సృష్టించిన దుర్యోధనాదులు, ఆకవుల జీవితానుభవంలోని వ్యక్తుల ప్రతిబింబములేకాని, జీవములేని జడపదార్థములు గారు. పూర్వకవులకు 20 వ శతాబ్దపు భావాలతో విమర్శించడం పొరబాటు. కవిత్వం ప్రచారం కాదని, నిత్యమైన సత్యమే, సౌందర్యమే కవిత్వానికి ప్రధానమనే విషయం గ్రహించినవాడు ఈవివాద లుండవనీ గ్రహింపవలెను.

తర్వాత శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి, శ్రీ జి. కోటయ్య, శ్రీ పువ్వాడ శేషగిరిరావుగార్లు కావ్యపఠనం చేశారు. అనంతరం శ్రీ పి. లక్ష్మీకాంతంగారు సభముగించుచూ మన కవిత్వాదర్శాన్ని గురించి విపులంగా వుపన్యసించారు.

మండలి అధ్యక్షులైన శ్రీ కలగర నాగభూషణంచౌదరిగారి వందనవాక్యాలతో సభముగిసింది. రాత్రి మండలివారు 'ప్రహ్లాద' దొంగాటకం అనే ప్రహసనాలను ప్రదర్శించారు. (ప్రత్యేక విలేఖరి)

బహిష్టు—మీకారణంవల్లనైన వా, తెలియతరలడి గలిచిపోయినచో 'కుమారి' (రిజిస్టర్డు) గ్యారంటీగా, నమ్మకమైనదిగా, యథాప్రకారంగా బహిష్టుప్రాదుర్భావమును చేకూర్చును. సంతానవిరోధానికికూడా పనిచేస్తుంది. రూ. 3/-, పోస్టేజి 12 అ. వేరు.
Mrs. P. DEVEE, F. D. S., (M. A.) Tollygunge, Calcutta. Stockists:-HARRY & SON, 93, China Bazar Road, Madras.

RANIPEN
RANIPEN
KALES SALES ASSOCIATION
FORT BOMBAY

ఆతంకనిగ్రహ మాత్రలు

సేవించి మీ యౌవనమును, సత్తువను, జీవశక్తిని కాపాడుకొనుడు. అర్ధశతాబ్దముకు మించి ప్రఖ్యాతిబడసిన ప్రశస్తమైన బలవర్ధకౌషధము.
32 మాత్రల డబ్బీ రూ. 1-0-0.
ఆతంకనిగ్రహ ఫార్మసీ
26, బ్రాడ్వే, మద్రాసు.
ఏజంట్లు:-శ్రీనివాస మెడికల్ స్టోర్సు, బెజవాడ. రాధాకృష్ణ మెడికల్ స్టోర్సు, ఏలూరు. ఆనంద ఫార్మసీ, మచిలీపట్టణము. ఆర్. వి. ఎస్. శర్మ, బుక్ సెల్లరు, రాజమండ్రి.

రూ. 1,000 లు పందెం
అద్భుతమైన పరిశోధన
మాజిక్ ఉంగరం
మాజిక్, కనికట్టువిద్యయూలంగా తయారుచేయబడిన యీ ఉంగరం అద్భుతమైన కార్యాలను చేస్తుంది. అపాయం, రోగం నుండి కాపాడుతుంది. దుష్టగ్రహాలేమి పనిచేయలేవు. ప్రణయం, వ్యాజ్యాలు, సేవలలో జయంపొంది, మితిలేనిధనం ఆర్జించగలుగుతారు. జేయేల ఈ ఉంగరం మీకు ఆంగరక్షు. వెల రు 1-15-0 లు పోస్టేజీ వేరు. గుణంలేదని ఋజువు చేస్తే వెల వాపసు. 2 (2-80)
SHRI RATNAGIRI SWAMI, P B. No.282, (A.P.M.) LAHORE

క్రొత్త జీవితము
అతిమూత్రవ్యాధుల నుండి విముక్తి
అతిమూత్రవ్యాధిని పోగొట్టు యీక్రొత్త విధానమువల్ల సంవత్సరములకొలదిగా అనుభవించిన బాధను మర్చిపోదురు. డయామెలిన్, 20 వ శతాబ్దపుగొప్ప పరిశోధన. అది సుప్రసిద్ధవైద్యులచేసిఫార్సుచేయబడినది. తారతమ్య గరిమను (Specific Gravity) సమపరచి, ఇంజక్షనులు, పథ్యము, ఉపవాసము మొదలైనవి అవసరములేకుండ చక్కెరను తగ్గించును.
అన్నిచోట్లను మంచి కెమిస్టుబద్ద దొరకును.
DIAMELIN FOR DIABETES
లోకల్ డిస్ట్రిబ్యూటర్లు: అప్పా అండ్ కో, రాయప్పేట్టనేడ్, మద్రాసు.
అనేక విషయములుగల ఉచిత క్యాటలాగునకు డయామెలినుకు, పోస్టుబాక్సు, నం. 55, డిల్లీకి వ్రాసుకొనుడు.

అసమానమైన
రేడియం ఎమరి
RADIUM EMERY SUPERFINE QUALITY
రేడియం ఎమరి తగిన గ్రేడ్ డ్ గ్రెయిన్సులలో 10, 12, 14, 16, 18, 20, 30, 40, 50, 60, 70, 80, 90, 120, 150 & 200 మెష్ సప్లయిచేయబడును. ఇది రైసుమిల్లులు, పిండిమరలు, ఎమరీ పేపరు, ఎమరీసుడ్డ తయారుచేయుటకు, గ్రైండింగ్ వీల్సు, మెటల్ యిండస్ట్రీ, అప్టికల్ యిండస్ట్రీ, యెలెక్ట్రోప్లేటింగ్, వాల్వుగ్రైండింగు మొదలైనవాటికి నుపయోగించును. పోల్ ఏజంట్లు:—
ఆనంద బ్రదర్సు,
మైసూరుబ్యాంక్ బిల్డింగు అవెన్యూరోడ్డు, బెంగుళూరుసిటీ.
దినుసుచోట గూడ దొరకును.
సౌత్ ఇండియా కార్పొరేషను (మద్రాస్) లిమిటెడ్, బెజవాడ.

సురాజమల్స్
వజ్రములు
నమ్మకమైన నగలవర్తకులు,
313, ఎస్ప్లనేడ్, మద్రాసు.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్.
"ఇండియాలో గొప్ప భారతీయ జాయింటు స్టాక్ బ్యాంకు" (స్థాపితము:—1911 డిసెంబరు)

అనుమతింపబడిన మూలధనం	రు 3,50,00,000	వెల్లింపబడిన మూలధనం	రు 1,68,13,200
చందాచేసిన మూలధనం	రు 3,36,26,400	రిజర్వు నిధులు	రు 1,48,32,000

ది 31-12-42 వరకు డిపాజిట్లు మొత్తం రూ. 59,65,34,300
హెడ్ఆఫీసు: మహాత్మగాంధీరోడ్డు, ఫోర్టు, బొంబాయి.
ఇండియాలో అంతటా 140 బ్రాంచీలు, సబ్ఆఫీసులు గలవు. మానేజింగు డైరెక్టరు: హెచ్. సి. కాప్టెన్, జే. పి.
దక్షిణ ఇండియాలోని బ్రాంచీలు:—ఆదోని, అల్లప్పి, బెంగుళూరు, బెజవాడ, కొచ్చిన్, కోయంబత్తూరు, కోవ (వర్కాలం), ఎర్నాకులం, గుంతకల్, కాయిల్‌పట్టి, కర్నూలు, మద్రాసు, మధుర, నంద్యాల, పాల్లడ్చి, శేరం, తిరుప్పూరు, త్రిసూరు, లోత్తుకుడి, ఉదమలపేట, విరుధునగర్.
లండన్ ఏజంట్లు:—మెసర్సు. బార్క్లేస్ బ్యాంక్ లిమిటెడ్, మెసర్సు. మిడ్‌లాండ్ బ్యాంక్ లిమిటెడ్.
న్యూయార్కు ఏజంట్లు:—ది న్యూయార్కు ట్రస్టు కంపనీ ఆఫ్ న్యూయార్కు.
అన్నివిధములగు బ్యాంకింగు వ్యాపారము చేయబడును. మరలుకువ్రాసి తెలిసికొనుడు.



మళ్లీ మా ఓడలు తిరిగి వచ్చినప్పుడు

యుద్ధంలో దెబ్బతిన్నా లొంగిపోక యుద్ధంలో అలసిపోయి విజయ పతాకం నెగురవేసిం తరువాత పీక్ ఫ్రీన్సు వారు తమ ఇంగ్లండు బిస్కట్లను, ఇండియాకు, తిరిగి రవాణాచేయుటకు సముద్ర మార్గములను ఉపయోగించుకొన ప్రయత్నింతురు. యుద్ధానంతరం మీరు అనుభవించు సుఖములలో ఇది ఒకటిగా మీకై వేచియున్నది.

పీక్ ఫ్రీన్సు ఇంగ్లీషు బిస్కట్లు
PEEK FREAN
ENGLISH BISCUITS

ఉష్ణప్రదేశములకు తగిన
"హెచ్.ఎం.వి. రేడియో"



మాడల్ 6212 A.
(ఏ. సి. కరెంటుకు)
వెల రూ. 495/-

అన్ని ప్రసారములను విన వీలగు 6 వాల్వుల 'స్ప్రెడ్ బ్యాండ్' రిసీవరు
- దక్షిణ అమెరికా ఆర్జంటైనులోని మా ఫ్యాక్టరీలో హిందూదేశపరిస్థితులకు నిర్మింపబడినది.
- 13, 16, 19, 25, 31, మీటర్లలో సమగ్రమయిన "స్ప్రెడ్ బ్యాండ్" ట్యూనింగ్ ఏర్పాటు కలది.
- సరిగా స్టేషనును యేర్పరిచికొనుటకై "మ్యాజిక్ ఐ" సాధనము కలది.
- ఉపయోగింపబడే కరెంటు: 100 - 255 వోల్టులు 50 - 100 సైకిల్స్ ఏ. సి.

"హెచ్. ఎం. వి." రేడియో వ్యాపారులయొద్ద మాత్రమే గలదు.
ది గ్రామఫోన్ కంపెనీ లిమిటెడ్, మదరాసు.
"హిస్ మాస్టర్స్ వాయ్స్" రేడియో

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.

నేషనల్ యిండస్ట్రియల్ ఎగ్జిబిషన్ (రిజిస్టర్డు)
గాంధీనగర్, బెజవాడ.
6-వ పర్యాయము
1943 మే 30 వ తేదీ మొదలు 1943 సం॥ జులై 9 వ తేదీవరకు.
భారతదేశమునకు కానవలసినది భారతీయపరిశ్రమలు.
స్టాలులను త్వరలో బుకింగుచేసికొని వివిధవస్తువుల ఘనతను ప్రదర్శించుకొనుడు.
ఎస్. నూరుద్దీన్, మేనేజింగు ప్రొప్రయిటరు.

సరస్వతీ పాకెట్ డిక్షనరి
బజారులో నున్న ఈ మాదిరి నిఘంటువులలో శ్రేష్ఠమైనది. సుమారు 17,000 ఇంగ్లీషు మాటలకు తెలుగర్థములు వివరముగా వ్రాయబడినవి. ఇది చేతనున్నవారికి సాధారణముగా పెద్ద నిఘంటువుల అక్కర ఉండదు. హైస్కూళ్లలో చదువు బాలబాలికలకు, ప్రైవేటుగా ఇంగ్లీషు నేర్చుకొనువారికి, ట్యూటర్లకు, మిసుల ఉపయోగకరము. పాకెట్టు సైజు. క్లాత్ బైండు. 666 పేజీలు. గిల్టుకాలికో. వెల రు 1-8-0.
వివరములకు:—సరస్వతీ పవర్ ప్రెస్, రాజమండ్రి, అని వ్రాసేది.

పాత్రుడుగారి బాలసంజీవిని
లివర్, స్ప్లీన్ జబ్బులను నివారించును.
డాక్టరు పిల్లాపాపయ్యపాత్రుడు & బ్రదర్,
నం. 7, సారంగపాణి కోయిల్ యీస్టుస్ట్రీటు, కుంభకోణము. | తిరుచినాపల్లి బ్రాంచి: 18, అండార్ వీధి, తెప్పకుళం.